
ANDHRAJYOTHY


ఆంధ్రజ్యోతి

5 విశాఖపట్నం
జిల్లా వార్తలు
శుక్రవారం 10 మే 2024






చంద్రబాబు అభివాదం



చంద్రబాబు ప్రసంగం



సీతంపేట జంక్షన్‌లో గురువారం రాత్రి జరిగిన సభకు హాజరైన అశేష ప్రజానీకం



సైకిల్ సింబల్ చూపుతున్న చంద్రబాబునాయుడు. చిత్రంలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ ఉన్నారు

మేటి నగరంగా విశాఖ

హైదరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేస్తా

- మెట్రో రైలు ప్రాజెక్టును కచ్చితంగా పట్టాలెక్కిస్తాం
- ఐదేళ్లలో వైసీపీ గెద్దలు దోచుకున్న భూములన్నీ స్వాధీనం చేసుకుంటాం
- నిజమైన వారసులకు తిరిగిస్తాం
- ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తాం
- భూకబ్జాదారులపై ఉక్కుపాదం మోపుతాం
- ఐటీ హబ్‌గా నగరం
- కంపెనీలు తీసుకువస్తాం, యువతకు ఉపాధి కల్పిస్తాం
- కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు సమగ్ర ప్రణాళిక
- పోలవరం పూర్తిచేసి నగరానికి రోజంతా తాగునీరిందిస్తా
- 95 శాతం మంది ఓటేసి కూటమికి అండగా నిలవాలి
- విశాఖ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు

విశాఖపట్నం, మే 9 (ఆంధ్రజ్యోతి): **ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌ను ప్రపంచం గుర్తించేలా అభివృద్ధి చేసినట్టుగానే విశాఖను అన్ని విధాలా అభివృద్ధి చేసి దేశంలోనే మేటి నగరంగా తీర్చిదిద్దుతానని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు.**

రెండున్నర దశాబ్దాల కిందట హైదరాబాద్‌లో ఐటీని ప్రమోట్ చేస్తే అందరు వింతగా చూశారని పేర్కొంటూ...ఇప్పుడు ప్రపంచంలో ఆ నగరం తనకంటూ గుర్తింపు తెచ్చుకుందని, అందులో తన ... మిగతా 6వ పేజీలో



చంద్రబాబునాయుడు సమక్షంలో పార్టీలో చేరిన భీమిలి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, వైసీపీ నాయకురాలు కొప్పుల ప్రభావతి తదితరులు

ఐదేళ్లుగా దోపిడీకి గురైన నగరం

గడచిన ఐదేళ్లలో వైసీపీ గెద్దలు నగర ప్రజల నుంచి దోచుకున్న ఆస్తులను స్వాధీనం చేసుకుని, నిజమైన వారసులకు అప్పగిస్తామన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తామని, కబ్జాదారులు వారి జోలికి వస్తే ఉక్కుపాదం మోపుతామన్నారు. యువత జీవితాలతో పాటు కుటుంబాలను ఛిద్రం చేస్తున్న గంజాయి విక్రయదారులపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. విశాఖలో ఐటీని ప్రమోట్ చేసి అనేక కంపెనీలు తీసుకువస్తామని, తద్వారా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టిస్తామన్నారు. సర్వీస్ సెక్టార్, ఉత్పత్తి రంగాలను ప్రోత్సహిస్తామని, మొత్తంగా ఐదేళ్లలో రెండు నుంచి మూడు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విశాఖపట్నానికి మెట్రో రైలు ప్రాజెక్టు తీసుకువచ్చానని, టెండర్లు పిలిచే దశలో ప్రభుత్వం మారడంతో జగన్ దానిని మూలన పడేశారని ఆరోపించారు. వచ్చే నెలలో కేంద్రంలో ఏర్పడనున్న నరేంద్రమోదీ ప్రభుత్వం సాయంతో మెట్రో రైలును విశాఖకు తీసుకువస్తామన్నారు. పోలవరం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తిచేస్తానని, నగరానికి రోజంతా తాగునీటిని అందిస్తానని హామీ ఇచ్చారు. విశాఖలో రైల్వేజోన్ ఏర్పాటుకు భూములు ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం దురదృష్టకరమన్నారు.

రుషికొండ ఎవడబ్బ సొత్తు?

రుషికొండ బోడిగుండు అయిపోయింది...రూ.500 కోట్ల ప్రభుత్వధనంలో సీఎం జగన్ ప్యాలెస్ కట్టాడు. అక్కడికి ఎవరూ వెళ్లకూడదట... వాళ్ల అబ్బ సొమ్మా రుషికొండ...అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. రహస్యంగా నిర్మాణాలు చేసి చివరకు రుషికొండపై కట్టింది టూరిజం గెస్ట్‌హౌస్ అని చెబుతున్నారన్నారు. విశాఖ వచ్చే పర్యాటకులు ప్రేమకొద్దీ రుషికొండ గెస్టుహౌస్‌లో దిగాలంటే రూ.కోటి ఇవ్వాలి. అంత సొమ్ము ఇచ్చి ఎవరైనా దిగుతారా?...అని చంద్రబాబు ప్రశ్నించారు. చివరకు అక్కడ ఆయనే దిగుతాడు..అదే జరిగితే విశాఖలో మీ ఇళ్లు స్వాధీనం చేసుకుంటాడని హెచ్చరించారు. అయినా మీలో ఎవరికీ ఇంకా రోషం రాలేదు...అని అన్నారు. రానున్న ఎన్నికల్లో..సైకిల్, కమలం, గాజు గ్లాస్‌కు ఓటు వేసి వైసీపీకి దిమ్మతిరిగేలా చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

వైసీపీకి ఇబ్బందే

- 80 శాతం ఉద్యోగులు వ్యతిరేకం
- పోస్టల్ బ్యాలెట్‌తో స్పష్టం
- కూటమి అభ్యర్థులకు మద్దతు
- జిల్లా ఓటర్లలో ఉద్యోగులు ఒక శాతం
- వారి కుటుంబ సభ్యులు, బంధువుల ఓట్లు కలిపితే మరో రెండు శాతం
- అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు ఒక శాతం
- పెన్షన్‌దారులు ఒక శాతం...

విశాఖపట్నం, మే 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వంపై బ్యాలెట్‌తో ఉద్యోగులు దండెత్తారు. తమను గడ్డిపరక మాదిరిగా చూస్తున్న జగన్‌పై మూడేళ్లుగా అసంతృప్తితో ఉన్న ఉద్యోగులు ఓటు రూపంలో ఇప్పుడు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. గడచిన నాలుగు రోజుల్లో జిల్లాలో ఓటు ఉన్న ఉద్యోగులు 15,450 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. తొలుత 13,076మందికి జిల్లా ఎన్నికల అధికారి ఫారం 12 జారీచేశారు. ఆ తరువాత మరికొంతమంది ఉద్యోగులను ఎన్నికల విధుల్లోకి తీసుకోవడంతో వారికి పోలింగ్ కేంద్రాల వద్ద ఫారం 12 జారీచేశారు. ఈ నేపథ్యంలో ముందుగా పేర్కొన్న 13,076 మందికి అదనంగా 2,374 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్నారు. వీరిలో 80 శాతానికిపైగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేశారని చెబుతున్నారు. నిఘా వర్గాల అంచనా కూడా అదే విధంగానే ఉంది. దీంతో అధికార పార్టీ అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభమైన తొలిరోజు ఆదివారం వైసీపీ అభ్యర్థులు పోలింగ్ కేంద్రాల్లో కనిపించలేదు. అయితే ఉద్యోగులు కూటమి వైపు మొగ్గు చూపినట్టు వార్తలు రావడంతో సోమ, మంగళవారాల్లో నగర పరిధిలో వైసీపీ అభ్యర్థులు ఒకరిద్దరు ఏయూలోని పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. అయినా ఉపయోగం లేకుండా పోయింది. ఉద్యోగులు ఎంతమంది ఉంటారు?, వారు ఓటేయకపోతే ఏమిటి?...అని అధికార పార్టీ భావిస్తే పొరబడినట్టేనని వారు వ్యాఖ్యానిస్తున్నారు. సాధారణంగా ఉద్యోగులు నిర్ణయం ... మిగతా 6వ పేజీలో



ఉత్సవానికి వేళాయె...

నేడే నిజరూపంలో భక్తులకు అప్పన్న దర్శనం

- తెల్లవారుజామున 4 గంటల నుంచి సామాన్య భక్తులకు అనుమతి
- ఏర్పాట్లు పూర్తి... లక్ష మంది వస్తారని అధికారుల అంచనా

సింహాచలం, మే 9: సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామి శుక్రవారం భక్తులకు నిజరూపంలో దర్శనం ఇవ్వనున్నారు. దీనినే చందనోత్సవంగా పేర్కొంటారు. ఏటా వైశాఖమాస శుక్లపక్ష తదియనాడు భక్తులకు నిజరూప దర్శనం కల్పించడం షట్‌చక్రవర్తులలో ఒకరైన పురూరవుని కాలం నుంచి ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలోనే శుక్రవారం అప్పన్న నిజరూప దర్శనానికి అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉత్సవంలో భాగంగా తెల్లవారుజామున ఒంటి గంటకు ... మిగతా 6వ పేజీలో



పుష్పాలంకరణ

ఓటుకు నోటు



పంపకాలు మొదలెట్టిన వైసీపీ

- నగరంలోని కొన్ని నియోజకవర్గాల్లో ఓటుకు రూ.2,500
- మరికొన్ని నియోజకవర్గాల్లో రూ.3 వేలు
- 20 నుంచి 50 ఇళ్లకు ఒకచోట పంపిణీ కేంద్రం ఏర్పాటు
- పట్టపగలే యథేచ్ఛగా నగదు పంపిణీ
- పట్టించుకోని పోలీసులు, ఎలెక్షన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు
- తమకే ఓటు వేస్తామని మాట ఇవ్వాలని కోరుతున్న వైనం
- అంత నమ్మకం లేకుంటే అవసరం లేదంటూ రివర్స్ అవుతున్న ఓటర్లు

విశాఖపట్నం, మే 9 (ఆంధ్రజ్యోతి): **పోలింగ్‌కు మరో మూడు రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సిద్ధమయ్యారు. జిల్లా పరిధిలో కొన్ని నియోజక వర్గాల్లో ఓటుకు రూ.2,500 చొప్పున, మరికొన్ని నియోజక వర్గాల్లో ఓటుకు రూ.మూడు వేలు చొప్పున పంపిణీ చేస్తున్నారు. నగరంలో పట్టపగలే ఓటర్లకు డబ్బులు పంచుతున్నా పోలీసులుగానీ, ఎన్నికల ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు గానీ ఆ విషయం తెలియనట్టు వ్యవహరిస్తుండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.**

ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఓటర్లు కూటమి వైపు మొగ్గుచూపుతున్నట్టు దాదాపు అన్ని సర్వేలు చెబుతున్నాయి. దీంతో తమకు ఓటమి తప్పదనే ఆందోళన వైసీపీ నేతల్లో మొదలైంది. దీంతో ఎలాగైనా ఓటర్లను తమ వైపు తిప్పుకోవాలనే ఆలోచనతో అధిష్ఠానం ఆదేశాల మేరకు అభ్యర్థులు గత కొంతకాలంగా ఓటర్లకు చీరలు, కూపన్లు, కుక్కర్లు వంటివి పంపిణీ చేస్తూ వచ్చారు. అయినప్పటికీ వైసీపీ అభ్యర్థుల గ్రాఫ్‌లో మార్పులేదని అధిష్ఠానం గుర్తించింది. దీంతో పోలింగ్‌కు మూడు రోజులు ముందు నుంచే ఓటర్లకు భారీగా డబ్బులు పంపిణీ చేయాలని, అందుకోసం ప్రణాళిక తయారుచేసుకోవాలని ఆదేశించింది. ఈ మేరకు ఇప్పటికే పార్టీ ఫండ్‌గా కొంత డబ్బు అభ్యర్థులకు చేరింది. పోటీలో ఉన్న అభ్యర్థులు తాము ముందుగా సిద్ధం చేసుకున్న డబ్బును ఓటర్లకు పంపిణీ చేసేందుకు వార్డులు వారీగా తరలించేశారు. పోలింగ్‌కు మరో ... మిగతా 6వ పేజీలో

వైసీపీ అభ్యర్థికి చెందిన నగదు భారీగా స్వాధీనం?

వైసీపీ నేత ఇంట్లో రూ.కోటి నగదు సీజ్? - మెయిన్ 3లో

- ఓటర్లకు పంచేందుకే దాచి ఉంచినట్టు అనుమానం


కార్మికులతో చర్చలు ఫలించలేదు

అదానీ గంగవరం పోర్టు వ్యూహాత్మక ప్రకటన



నిర్వాసిత కార్మికులతో చర్చిస్తున్న దృశ్యం

విశాఖపట్నం, మే 9 (ఆంధ్రజ్యోతి): నిర్వాసిత కార్మికులతో నిర్వహించిన చర్చలు అసంపూర్తిగా ముగిశాయని అదానీ గంగవరం పోర్టు గురువారం ప్రకటించింది. హైకోర్టు ఆదేశాల మేరకు దఫదఫాలుగా వారితో చర్చలకు యత్నించామని, కానీ వారు సమ్మె విరమణకు అంగీకరించలేదని పేర్కొంది. ఉద్యోగులను పోర్టులోకి రాకుండా అడ్డుకుంటున్నారని, దీనివల్ల స్టీల్‌ప్లాంటుతో పాటు ఎన్‌టీపీసీ, ఎన్ఎండీసీ తదితర సంస్థలకు ముడి పదార్థాలు సరఫరా చేయలేకపోతున్నామని వివరించింది. గత నెల పదో తేదీన మొదలైన వివాదం ఇప్పటికీ ముగియలేదని తెలిపింది. అయితే నిర్వాసిత కార్మికులు ఏమి డిమాండ్ చేశారు?, వాటిలో ఎన్నింటికి పోర్టు యాజమాన్యం ఆమోదం తెలిపింది?, వేటిని తిరస్కరించింది?...అనే విషయాలు ఎక్కడా వెల్లడించలేదు. పైగా కలెక్టర్ లేదా పోలీస్ కమిషనర్ సమక్షంలో చర్చలు జరిపితేనే వస్తామని నిర్వాసిత కార్మికులు చెబుతున్నా...పోర్టు యాజమాన్యం వారిని ఆహ్వానించడం లేదు. గత ఆగస్టులో కలెక్టర్ సమక్షంలో జరిగిన చర్చల్లో ఆమోదించిన అంశాలను యాజమాన్యం అమలు చేయడం లేదని కార్మికులు ఆరోపిస్తుండగా, పోర్టు విడుదల చేసిన ప్రకటనలో మాత్రం.. చాలా వాటిని అమలు ... మిగతా 6వ పేజీలో



ఈ సంచికతో పాటు 32 పేజీల అప్పన్న చందనోత్సవం ప్రత్యేక అనుబంధం అందుకోండి.
- ఎడిటర్



వన్‌టౌన్‌లో చేస్తున్న ప్రచారంలో వంశీకృష్ణ, విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సతీమణి తేజస్విని



అభివాదం చేస్తున్న సినీనటి నమిత

చిరు వ్యాపారులకు న్యాయం చేస్తా

» దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్

పూర్ణామార్కెట్, మే 9: వైసీపీ పాలనలో సమస్యలు ఎదుర్కొంటున్న చిరు వ్యాపారులను కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే వారికి అన్ని విధాలుగా అండదండలందిస్తామని జనసేన దక్షిణ నియోయకవర్గ అభ్యర్థి వంశీకృష్ణ హామీ ఇచ్చారు. గ్రేటర్ 35వ వార్డులో ఆయన పలు ప్రాంతాల్లో పర్యటించారు. వీధుల్లో కుల సంఘాల పెద్దలను కలసి కూటమి అభ్యర్థులకు ఓటేయాలని అభ్యర్థించారు. వైసీపీ ప్రలోభాలకు లోనైతే భవిష్యత్తు మరింత అంధకారవుతుందని హెచ్చరించారు. పూర్ణామార్కెట్ వద్ద ఫుట్‌పాత్‌లపై టిఫిన్, నూడిల్స్ దుకాణాల వద్ద వ్యాపారులతో మాట్లాడారు. తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరావు, టీడీపీ వార్డు అధ్యక్షుడు బుచ్చారామిరెడ్డి, పూర్ణామార్కెట్ శ్రీవరసిద్ధి వినాయక వర్తసంఘం కార్యదర్శి గంగాడ గోవింద్. నందమూరి అభిమానులు పాల్గొన్నారు. వైసీపీ పాలనలో అధోగతిపాలైన రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే కూటమి అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సతీమణి తేజస్విని కోరారు. గురువారం 37వ వార్డు పరిధిలోని రెల్లివీధి, కొత్తఆగ్రహారం, గొల్లవీధి, జాలరిపేట తదితర ప్రాంతాల్లో వంశీకృష్ణ, ఆమె ప్రచారం చేశారు. ఈసందర్భంగా తేజస్విని మాట్లాడుతూ, విశాఖ ప్రగతి పథం, మత్స్యకార గ్రామాల అభివృద్ధి, మహిళల సంక్షేమం కూటమితో సాధ్యమన్నారు. మత్స్యకార సంఘ నేత వలిశెట్టి తాతాజీ పాల్గొన్నారు.

జనాలపై సీఎం జగన్ మోయంలేని భారం: ప్రజాగళంలో వంశీకృష్ణ

ముఖ్యమం త్రి జగన్ బటన్‌లు నొక్కేందుకే ఉన్నారని దక్షిణం జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస ఎద్దేవా చేశారు. సీతంపేట కూడలి దుర్గాగణపతి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. చెత్తపన్ను, ఆస్తి పన్ను పెంపుతో ప్రజలపై మోయలేని భారం వేశారన్నారు. ప్రజలకు తమ ఆస్తులపై హక్కు లేని విధంగా యాక్ట్ తీసుకువచ్చారన్నారు. ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకివచ్చిన జగన్‌అభివృద్ధిని పదేళ్ల వెనక్కి తీసుకుపోయారన్నారు. దర లు పెంచారన్నారు.

కూటమితోనే అభివృద్ధి: సినీనటి నమిత

డాబాగార్డెన్స్/ అల్లిపురం: తెలుగుదేశం, జనసేన , బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని బీజేపీ తమిళనాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు , సినీనటి నమిత ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.విజయానందరెడ్డి ఆధ్వర్యంలో ఏన్డీఏ అభ్యర్థులకు మద్దతుగా 31, 33వ వార్డుల్లోని సౌత్‌జైల్‌రోడ్డు నుంచి డాల్ఫిన్ హోటల్, అల్లిపురం, నీలమ్మచెట్టు తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.

అరాచక పాలనను అంతమొందిద్దాం

» ఉత్తర నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ రాజు

సీతంపేట, డాబాగార్డెన్స్ మే 9: ఉత్తర నియోజకవర్గంలో వైసీపీ నేతల అరాచకపాలన సాగుతోందని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెనుమత్స విష్ణుకుమార్‌రాజు విమర్శించారు. గురువారం సాయంత్రం సీతంపేట కూడలిలోని దుర్గాగణపతి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రజాగళం సభలో ఆయన తనదైన శైలిలో మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో ఉత్తర నియోజకవర్గంలో అందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులు చేపట్టిన విషయం ప్రజలకు తెలుసునన్నారు. అలాగే, భూ కబ్జాలతో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసింది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డేనని విమర్శించారు. విశాఖను అభివృద్ధి చేస్తామని చెప్పి రాష్ట్రంలో ఒక్క పరిశ్రమ కూడా రానివ్వకుండా చేశారన్నారు. చంద్రబాబును ఎయిర్‌పోర్టులో అడ్డుకుని గుడ్లు, వాటర్ బాటిళ్లతో కొట్టి అవమానించిన, అలాగే, విశాఖలో పవన్ కల్యాణ్ యాత్రను అడ్డుకున్ననేతగా ఉత్తరంలో వైసీపీ తరపున పోటీచేస్తున్న కేకే రాజును అందరికీ తెలిసిన విషయమేనని గుర్తుచేశారు.అటువంటి దౌర్జన్యాలకు పాల్పడిన వ్యక్తికి ఓటు వేస్తే అరాచకం, రౌడీయిజమే మిగులుతుందని హెచ్చరించారు. అనుభవం గల చం ద్రబాబు నాయకత్వం అవసరన్నారు. కూటమి అభ్యర్థిగా తనకు కమలం గుర్తుపై ఓటు వేసి అసెంబ్లీకి పంపించాలన్నారు. విశాఖ ఎంపీగా పోటీ చేస్తున్న శ్రీభరత్‌ను గెలిపించాలని కోరారు.

జగన్ పాలనలో విశాఖలో రౌడీయిజం..: శ్రీభరత్

గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం విశాఖలో ఎటువంటి అభివృద్ధి చేయలేదనినగరంలో రౌడీయిజం, గూండాయిజం మాత్రం పుట్టుకువచ్చిందని ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ పేర్కొన్నారు. 2014లో కూటమి అభ్యర్థిగా గెలిచిన విష్ణుకుమార్‌రాజు నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలతోపాటు ప్రజలకు చేరువగా ఉన్నారని తెలిపారు. 2020లో విశాఖ ఎయిర్‌పోర్టుకు వచ్చిన చంద్రబాబును ఇక్కడ ఉత్తర వైసీపీ అభ్యర్థి కేకే రాజు ఎంతటి దాడికి పాల్పడ్డారో అందరికీ తెలిసిన విషయమే అన్నారు. అదే విధంగా పవన్ కల్యాణ్‌ను సైతం విశాఖలో బంధించిన సంఘటనను ఇంకా ప్రజలు మర్చిపోలేదన్నారు. ఇక్కడ పరిశ్రమలు రాకుండా సర్వనాశనం చేశారన్నారు. టీడీపీ పాలనలో వచ్చిన లూలూమాల్‌ను తరలించిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. ఇప్పుడు నిర్మిస్తున్నఇనార్బిట్‌మాల్ తాము తెచ్చినట్టు చెప్పుకుంటున్న ఆపార్టీ నాయకులు దానికి కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్ అని శ్రీభరత్ వివరించారు. కూటమి గెలిపిస్తే.. విశాఖలో ఉద్యోగావకాశాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సభఅనంతరం టీడీపీ ఉత్తరం ఇన్‌చార్జి నజీర్ ముస్లిం పద్ధతిలో చంద్రబాబుకు టోపీ తొడిగిసన్మానం చేశారు. పసుపులేటి ఉషాకిరణ్ శాలువతో సన్మానించారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శివిజయ్‌కుమార్ వ్యవహరించి నేతలు, కార్యకర్తలను ఉత్సాహపరిచారు. సభా ప్రాంగాణంలో విష్ణుకుమార్ రాజు కుమార్తె శ్యామలా దీపిక, సునీల్ అగర్వాల్, టీడీపీ అధ్యక్షుడు నమ్మి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు ప్రజాగళం సభలో మాట్లాడుతున్న విష్ణుకుమార్‌రాజు

19న శాంతినగర్‌లో దుర్గమ్మ జాతర



అమ్మవారు

అక్కయ్యపాలెం, మే 9 : గ్రేటర్ 46వ వార్డు కైలాసపురం రోడ్డు శాంతినగర్‌లోని దుర్గమాంబ జాతర మహోత్సవం ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త ఎరిపిల్లి అప్పా రావు తెలిపారు. జాతర రోజు అమ్మవారికి ఉదయం ఆరు గంటల నుం చి పసుపు కుంకుమలతో విశేష అభిషేకాలు జరుగుతాయని పేర్కొన్నారు. సాయంత్రం అ మ్మవారిఘటాల ఊరేగింపు ఉంటుందన్నారు. ఈసం దర్భంగా సినీ సంగీతవిభావరి ఉంటుందని చెప్పా రు.



55వ వార్డు ప్రచారంలో కేకే రాజు



ఎన్‌జీజీఓస్ కాలనీ సంక్షేమ సంఘ సభ్యులతో సమావేశం

అందుబాటులో ఉంటా...ఆదరించండి

» ఉత్తర నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కేకే రాజు

కంచరపాలెం, మే 9: ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే.. అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని ఉత్తర వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు విజ్ఞప్తి చేశారు. జీవీఎంసీ 55వ వార్డు పరిధి ధర్మానగర్‌లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తనకు పదవిలేకున్నా.. గత ఐదేళ్లుగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేసినట్టు చెప్పా రు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే రుణపడి ఉంటానన్నారు.అర్హులందరికీ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చుతానన్నారు. వార్డు కార్పొరేటర్ శశికళ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి కేపీ రత్నాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్‌జీజీఓస్ కాలనీ ప్రతినిధులతో సమీక్ష

మాధవధార; ఉత్తర నియోజకవర్గ అభివృద్ధి, గత ఐదేళ్ల పాలనలో జరిగిన ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసీపీ అభ్యర్థి కేకే రాజు సూచించారు. 49వ వార్డు మురళీనగర్ ఎన్‌జీజీఓస్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో గురువారంసమీక్ష సమావేశం నిర్వహించారు. కాలనీ ప్రెసిడెంట్ పార్వతీశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ పి.బలరాం, కార్యవర్గ సభ్యులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 175 అసెంబ్లీ స్థానాలు గెలవాలన్న సీఎం ఆకాంక్షను నెరవేర్చేలా కృషి చేయాలన్నారు. సీఎం చేపడుతున్న ప్రగతి పనులు నిర్విరామంగా కొనసాగాలంటే, తిరిగి వైసీపీ అధికారంలోకి రావాలని రాజు అన్నారు.

చంద్రబాబుతోనే హిందూ ధర్మ పరిరక్షణ

» సాధు హిందూ పరిషత్ ప్రతినిధి శ్రీనివాసానంద సరస్వతి



బ్రోచర్ విడుదల చేస్తున్న సంఘాల నాయకులు

మహారాణిపేట, మే 9: ఆంధ్రప్రదేశ్‌లో హిందూ దేవాలయాలు, హిందూ ధర్మాన్ని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మాత్రమే పరిరక్షించగలరని ఆంధ్రప్రదేశ్ సాధూ పరిషత్ ప్రతినిధి స్వామీజీ శ్రీనివా సానంద సరస్వతి అన్నారు. గురువారం విశాఖ పర్యట నకు వచ్చిన చంద్రబాబునాయుడును మఠాధిపతులు, పీఠాధిపతులు, స్వామీజీలు కలసి సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం చం ద్రబాబుకు సాధ్యమని, అందువల్ల ఆయన ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈనేపథ్యంలో కూటమికి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.చంద్రబాబుకు స్వామీజీలు ఆశీర్వచనాలు అందించారు.

వైసీపీని చిత్తుగా ఓడించాలి

» సైరా రెడ్డి, మాలల ఐక్యవేదిక, దళిత బహుజన ఫ్రంట్ నేతలు



బ్రోచర్ విడుదల చేస్తున్న నాయకులు

సీతంపేట, మే 9: ఐదేళ్ల పాలనలో దళిత, బహుజనులకు, ఆగ్రవర్ణ నిరుపేదలకు తీరని ద్రోహం చేసిన వైసీపీని చిత్తుగా ఓ డించాలని అఖిల భారత సైరా రెడ్డి సంక్షేమం సంఘం, మాలల ఐక్యవేదిక, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు పిలుపునిచ్చారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో 'వైసీపీని ఓడిద్దాం- అమరావతిని నిర్మిద్దాం' పేరిట రూపొందించిన బ్రోచర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత, బహుజన ఫ్రంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేశం భాగ్యరావు మాట్లాడుతూ, దళితులకు చెందిన 27 సంక్షేమ పథకాలు రద్దుతోపాటు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను నవరత్నాలకు మళ్లించి జగన్ మోసగించారన్నారు. అఖిల భారత సైరా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డీఎన్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో అగ్రవర్ణాల పేదలకు అన్ని విధాలా అన్యాయం చేశారన్నారు. మద్యం ని షేధించి ఓట్లు అడుగుతానన్న జగన్ ఎలా ఈ ఎన్నికల్లో ప్రజల ముం దుకురాగలుగుతున్నారన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాలమహానాడు వ్యవస్థాపక కన్వీనర్ డాక్టర్ దాకే సువర్ణరత్నం, మాల మహానాడు సిటీ అధ్యక్షుడు బొచ్చ రామసూర్య పాల్గొన్నారు.

వ్యక్తి మృతికి బాధ్యులైన నిందితులకు యావజ్జీవ జైలు

విశాఖపట్నం (లీగల్) మే 9: మద్యానికి డబ్బులివ్వలేదని ఒక వ్యక్తిని కొట్టి తీవ్రంగా గాయపరిచి అయన మృతికి కారణమైన ముగ్గురికి యావజ్జీవ కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున జరిమానా విధిస్తూ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఎం. వెంకటరమణ గురువారం తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో ఏడాది పాటు జైలు శిక్ష ఉంటుందని పేర్కొన్నారు. ప్రత్యేక పబ్లిక్‌ప్రాసిక్యూటర్ అందించిన వివరాలివి.. మృతుడు బండా దేవుడు (43) కంచరపాలెం దరి సంజీవయ్య కాలనీ-2లో నివశిస్తుండేవారు. కంకటాల సిల్క్స్‌లో డ్రైవర్‌గా పనిచేశారు. 2013 అక్టోబరు ఒకటో తేదీన దేవుడు తన ఇంటి నుంచి విధులకు బయలుదేరగా, మార్గమధ్యలో నిందితులు పావడ మధు, మట్టా సోమశేఖరరాజు, లింగాల అఖిల్ కలిసి తమకు మద్యం తాగడానికి డబ్బులివ్వాలని అడిగారు. తనవద్ద డబ్బులు లేవని దేవుడు సమాధానమివ్వడంతో ఆ ముగ్గురూ కలిసి అతనిని పిడిగుద్దులతో పొట్టపై గాయపరిచారు. దీంతో అదే రోజు రాత్రి కేజీహెచ్‌లో దేవుడు చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో భార్య పార్వతి ఫిర్యాదు మేరకు కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు.

ఉత్సవానికి వేళాయె...

... 5వ పేజీ తరువాయి

సుప్రభాత సేవతో స్వామిని మేల్కొలుపుతారు. ఆ తరువాత వేద మంత్రోచ్చారణల నడుమ ఆలయ వైదికలు వెండి బొరిగెలతో స్వామి వారిపై ఏడాది పొడవునా కప్పబడి ఉండే చందనం తొలగిస్తారు. అనంతరం సుమారు మూడు గంటలకు ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు దర్శనం కల్పిస్తారు. నాలుగు గంటల నుంచి సాధారణ భక్తులకు దర్శనాలు కల్పించాలని నిర్ణయించారు. భక్తుల దర్శనాల అనంతరం రాత్రి సంప్రదాయపరులైన శ్రీవైష్ణవస్వాములచే సహస్ర ఘటాలతో పవిత్ర గంగ ధార జలాలతో, పంచామృతాలతో, ఫలరసాలతో అభిషేకాలు జరుపుతారు. ఆ కార్యక్రమం పూర్తయిన తరువాత తొలివిడత మూడు మణుగుల చందనాన్ని స్వామికి అర్చకులు సమర్పిస్తారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలను దేవదాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికల్ వలవెన్ సమర్పించనున్నారు. చందనోత్సవానికి సుమారు లక్షకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నట్టు అంచనా వేసిన అధికారుల బృందం జిల్లా కలెక్టర్ డా.ఎం.మల్లికార్జున పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తోంది. భక్తుల కోసం ప్రత్యేకంగా క్యూ మార్గాలను ఏర్పాటుచేశారు. తాగునీరు సరఫరా, పారిశుధ్య నిర్వాహణ, రవాణా సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకున్నారు.

వైసీపీకి ఇబ్బందే

... 5వ పేజీ తరువాయి

కీలకంగా మారుతుందని ప్రతి ఎన్నిక రుజువుచేసింది. మొత్తం ఓటర్లలో ఉద్యోగుల శాతం ఒక శాతం వరకూ ఉండవచ్చుగానీ..వారి కుటుంబ సభ్యులు, మిత్రులు, బంధువులు కలిపితే ఐదారు శాతం ఉంటారని అంచనా. ఈ నేపథ్యంలో విశాఖ జిల్లాలో ఓటు ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సర్వీస్‌లో ఉన్నవారు 13,076 మందిగా ఎన్నికల విభాగం వివరించింది. తరువాత వీరి సంఖ్య 15,450కు పెరిగింది. జిల్లాలో మొత్తం ఓటర్లు 20,12,373 మంది. అంటే ఉద్యోగులు 0.76 శాతం అన్నమాట. ఇంకా పోస్టల్ బ్యాలెట్ రాని ఉద్యోగులతో కలిపితే ఒక శాతంగా ఉంటారు. ప్రతి ఉద్యోగి ఇంట్లో కనీసం రెండు ఓట్లు ఉంటాయి. ఇంకా బంధువులు ఉంటారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు 20 వేల మంది (ఒక శాతం), జిల్లాలో పింఛన్‌దారులు 19 వేల మంది (ఒక శాతం కంటే కొంచెం తక్కువ) ఉన్నారు. వారి ఇంట్లో కనీసం రెండు ఓట్లు ఉన్నాయనుకుంటే మరో రెండు శాతం ఉంటారు. ఈ లెక్కన ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేస్తే ఫలితాలు తారుమారవుతాయని ఉపాధ్యాయ సంఘ నేత ఒకరు వ్యాఖ్యానించారు. 'మనమేమిటో ఓటు ద్వారా చూపించాం... రేపు కుటుంబ సభ్యులు, మిత్రులు, తెలిసిన వారికి చెప్పాలి..ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయించాలి..' అంటూ పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసి ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల శిక్షణకు హాజరైన ఉద్యోగులు ఒకరితో మరొకరు తమ మనసులో మాటలు పంచుకున్నారు. ఒకటో తేదీన జీతం, పింఛన్ తీసుకోవడం ఉద్యోగి/రిటైర్డ్ ఉద్యోగి కోర్కె. అటువంటిది వైసీపీ ప్రభుత్వ హయాంలో జీతం/పెన్షన్ ఎప్పుడు చేతికందుతాయో తెలియని పరిస్థితి నెలకొందని, అందుకే ఈ ప్రభుత్వాన్ని సాగనంపాలని నిర్ణయించుకున్నట్టు ఒక టీచర్ వ్యాఖ్యానించారు. తమతోపాటు కుటుంబ సభ్యులు కూడా గడచిన మూడేళ్లుగా అనేక ఇబ్బందులు పడ్డారని, అంతా వైసీపీకి వ్యతిరేకంగా ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని మహిళా టీచర్ ఒకరు అన్నారు. ప్రభుత్వంపై కసి, కోపం లేకపోతే మండుటెండను లెక్కచేయకుండా ఓటు వేసేందుకు ఎందుకు వస్తామని ప్రశ్నించారు. కాగా పోస్టల్ బ్యాలెట్‌పై రాష్ట్రస్థాయిలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు జిల్లాలో ఆయా సంఘాల బాధ్యులకు ఫోన్ చేసి వాకబుచేశారు. ఎక్కువమంది ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేశారని పలువురు జిల్లా నేతలు రాష్ట్ర నేతలకు నివేదించినట్టు చెబుతున్నారు.

ఓటుకు నోటు

... 5వ పేజీ తరువాయి

మూడు రోజులు మాత్రమే గడువు ఉండడంతో బుధవారం అర్ధరాత్రి నుంచే ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నగర పరిధిలోని కొన్ని నియోజకవర్గాల్లో ఓటుకు రూ.2,500 చొప్పున పంపిణీ చేస్తుండగా, మరికొన్ని నియోజకవర్గాల్లో రూ.మూడు వేలు చొప్పున పంపిణీ చేస్తూ ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేస్తామని మాట ఇవ్వాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా కొంతమంది ఓటర్లు మాత్రం 'ఓటు వేస్తామని నమ్మితేనే డబ్బులు ఇవ్వండి. నమ్మకం లేకపోతే ఇవ్వకండి. అంతేగానీ మాట ఇవ్వాలని అడగడం సరికాదంటూ' అభ్యంతరం చెబుతున్నారు. అటువంటి సందర్భంలో మాత్రం డబ్బులు పంపిణీ చేస్తున్న వార్డు స్థాయి నేతలు, పోటీలో అభ్యర్థులకు సంబంధించిన మనుషులు మాట తమాయించుకుని 'అలాగని కాదు. మీరంతా ఓటు వేస్తారని నమ్మకం ఉంది కాబట్టే డబ్బులు ఇస్తున్నాం. ఇంకోలా భావించవద్దంటూ' బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారు. ఇదిలావుంటే ఓటర్లకు డబ్బులు పంపిణీ కార్యక్రమం గురువారం ఉదయం నుంచి ప్రతి 20 నుంచి 50 ఏళ్లకు ఒకచోట ఏర్పాటుచేస్తున్నారు. ముందుగా ఒక బృందం ఆ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేస్తోంది. ఆ స్లిప్పులను తీసుకుని ఫలానాచోటకు వెళితే అక్కడ డబ్బులు ఇస్తారని చెబుతుంది. ఓటర్లు తమ ఇంట్లో ఓటర్లకు సంబంధించిన స్లిప్పులు, ఓటరు గుర్తింపు కార్డులను తీసుకుని వారు చెప్పిన చోటకు వెళుతున్నారు. అక్కడ పోటీలో ఉన్న అభ్యర్థికి చెందిన మనిషితోపాటు స్థానికంగా ఉండే పార్టీ నాయకుడు కలిసి స్లిప్పులు చూసి, తమ జాబితాలో వారి వివరాలను నమోదు చేసుకున్న తర్వాత ఓటుకు రూ.2,500, కొన్నిచోట్ల రూ.మూడు వేలుచొప్పున అందజేస్తున్నారు. డబ్బుల కోసం ఒకేసారి అందరూ వచ్చేస్తుండడంతో పంపిణీ చేస్తున్న చోట రద్దీ నెలకొంటోంది. పట్టపగలే డబ్బులు పంపిణీ కార్యక్రమం జరుగుతున్నాసరే కనీసం పోలీసులుగానీ, ఎన్నికల ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలుగానీ ఆటువైపు కన్నెత్తి చూడకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

కార్మికులతో చర్చలు ఫలించలేదు

... 5వ పేజీ తరువాయి

చేశామని పేర్కొంది. స్టీల్‌ప్లాంటుకు తక్షణమే బొగ్గు సరఫరా పునరుద్ధరించాలని హైకోర్టు ఆదేశం ఇచ్చి వారం రోజులు అవుతున్నా పోర్టు, కార్మికులు దానిని అమలు చేయలేదు. దీంతో స్టీల్‌ప్లాంటు అధికారుల సంఘం కోర్టు ధిక్కారం పిటిషన్ వేసింది. దీనిపై పోర్టు, కార్మికులు, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, చీఫ్ సెక్రటరీలకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. దీనికి సమాధానం చెప్పుకోవడానికి, తాము చర్చలు జరపామని కోర్టుకు వెల్లడించడానికే అదానీ పోర్టు ప్రతినిధులు పత్రికలకు ప్రకటన జారీ చేశారని, కానీ వారు ఒక్క మెట్టు కూడా కిందికి దిగి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఒక్క హామీ కూడా ఇవ్వలేదని కార్మిక సంఘాలు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నాయి.





మేటి నగరంగా విశాఖ

... 5వ పేజీ తరువాయి

పాత్ర ఉండడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. అదే స్థాయిలో విశాఖను అభివృద్ధి చేయడమే కాకుండా అన్ని వర్గాలు జీవించేలా, అత్యంత నివాసయోగ్యమైన నగరంగా మారుస్తానని పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి సీతంపేట జంక్షన్‌లో జరిగిన సభలో పాల్గొన్న చంద్రబాబునాయుడు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే విశాఖ అభివృద్ధి, ఉపాధి, శాంతిభద్రతలు, ప్రజలకు రక్షణ వంటి అనేక అంశాలకు సంబంధించి అనర్గళంగా మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు తరువాత నగరంలో శాంతిభద్రతలకు పెద్దపీట వేసి ప్రజాస్వామ్యం పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. విశాఖ ఎయిర్‌పోర్టులోకి రౌడీలను తీసుకువచ్చి, తనను అడ్డుకున్న వ్యక్తి విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, అటువంటి రౌడీలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాదర్బార్ నిర్వహించేందుకు వచ్చిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను నగర బహిష్కరణ చేసిన వైసీపీ పాలకులు నగరంలో అనేక అరాచకాలకు పాల్పడ్డారన్నారు.

దోచుకునేందుకే బొత్స రాక

బొత్స కుటుంబం రాజకీయాల్లో ఉండి విజయనగరాన్ని దోచుకున్నారని, ప్రస్తుతం విశాఖను దోచుకునేందుకు తన భార్యను ఇక్కడ ఎంపీ అభ్యర్థిగా పోటీకి నిలిపారని చంద్రబాబు ఆరోపించారు. ఐదేళ్లుగా విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి ఉత్తరాంధ్రను దోచుకుంటున్నా కేవలం మంత్రి పదవి కోసమే బొత్స పల్లెత్తు మాట అనలేదని ఆరోపించారు.

కాలుష్య నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక

విశాఖ పోర్టు కారణంగా నగరంలో బొగ్గు ధూళి రేగి ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతోందని చంద్రబాబు ఆందోళన వ్యక్తంచేశారు. పోర్టు కాలుష్యం నియంత్రించేందుకు గతంలోనూ పలు చర్యలు తీసుకున్నామని, ఈసారి కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు సమగ్ర ప్రణాళిక అమలు చేస్తామన్నారు. విశాఖ ఉత్తర, తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లోని కొండవాలు ప్రాంతాల్లో రక్షణ గోడలు నిర్మించి నివాసితులకు రక్షణ కల్పిస్తామన్నారు. నగరంలో అస్తవ్యస్తంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పూర్తి చేస్తామని, గుంతల రోడ్లను సుందరంగా మారుస్తామన్నారు. తన హయాంలో నిర్మించిన టిడ్కో, హుద్‌హుద్ ఇళ్లు అర్హులైన పేదలకు అందిస్తామని, గూడు లేని ప్రతి పేదోడికీ నివాస స్థలం ఇస్తామన్నారు. ప్రధాని నరేంద్రమోదీ దేశంలో నాలుగు కోట్ల ఇళ్లు మంజూరుచేశారని, అందులో నుంచి నగరానికి భారీగా ఇళ్లు తీసుకువస్తామన్నారు. గతంలో విశాఖలో 65 శాతం మాత్రమే పోలింగ్ జరిగిందని, ఈనెల 13న జరగనున్న పోలింగ్‌లో 95 శాతం మంది ఓటేయాలని చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. ఎండ ఉందని ఇంట్లో కూర్చుంటే మీ జీవితం...మీ బిడ్డల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. ఓటు ద్వారానే మనందరి భవిష్యత్తు బాగుపడుతుందన్నారు. ఓటు వేయకపోతే ప్రభుత్వాలను అడిగే హక్కు ఉండదని స్పష్టంచేశారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి మార్పునకు నాంది పలకాలని పిలుపునిచ్చారు.

కూటమి అభ్యర్థుల పరిచయం

విశాఖ పార్లమెంటు, శాసనసభ ఎన్నికల్లో కూటమి తరపున పోటీచేస్తున్న అభ్యర్థులను టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజలకు వినూత్నంగా పరిచయం చేశారు. విశాఖ పార్లమెంటుకు పోటీచేస్తున్న శ్రీభరత్‌ను పరిచయం చేస్తూ...విద్యావంతుడు, యువకుడు...గతంలో కొద్దితేడాతో ఓడిపోయారు. ఈసారి రికార్డు మెజార్టీ ఇవ్వాలన్నారు. విశాఖ ఉత్తర నుంచి పోటీచేస్తున్న విష్ణుకుమార్‌రాజు 2014 నుంచి 2019 వరకు ఎమ్మెల్యేగా ఉన్నారని, సమయస్ఫూర్తి కలిగిన వ్యక్తి, మంచివాడని, దక్షిణం నుంచి వంశీకృష్ణ శ్రీనివాస్ ఎమ్మెల్సీ పదవిని వద్దనుకుని జనసేనలో చేరి బరిలో నిలిచారన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్‌కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అందుకే వంశీ కోసం గాజు గ్లాసుకు ఓటేసి గెలిపించాలన్నారు. భీమిలి నుంచి సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు పోటీచేస్తున్నారు. గతంలో అక్కడే ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆయన గెలుపు ఖాయం..అయితే మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. తూర్పు ఎమ్మెల్యేగా నాలుగోసారి బరిలో ఉన్న వెలగపూడి రామకృష్ణబాబు ప్రజల మనిషి..కాలినడకన పర్యటిస్తారు...అందరివాడిగా పేరు తెచ్చుకున్నారు...ఆయన్ని మరోసారి గెలిపించండంటూ కోరారు. పశ్చిమ నుంచి గణబాబు పోటీచేస్తున్నారు...ఆయన తండ్రి టీడీపీలో ఎంపీగా పనిచేశారు. విలువలతో ఉన్న కుటుంబం అది. క్రమశిక్షణతో మెలిగే గణబాబును గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈనెల 13న ప్రతి ఒక్కరు ఓటు వేస్తామని సభకు హాజరైన వారితో ప్రమాణం చేయించారు.

సామాజిక పింఛన్ రూ.4,000 అందిస్తాం

టీడీపీ 'గాజువాక' అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు

కూర్మన్నపాలెం, మే 9: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరలను నియంత్రిస్తామని, ప్రతి మహిళకు నెలకు రూ.1,500 ఆర్థిక సహాయాన్ని అందిస్తామని, లబ్ధిదారులకు నెలకు రూ.నాలుగు వేల చొప్పున సామాజిక పింఛన్‌ను అందజేస్తామని తెలుగుదేశం పార్టీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 86వ వార్డు పరిధి పకీరుతఖ్యా,వుడా ఫేజ్-2లో టీడీపీ వార్డు ఇన్‌చార్జి నల్లూరు సూర్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ముస్లింల సంక్షేమం, అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యమని, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టాలు, ఏటా యువత కోసం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఉక్కు కర్మాగారం కార్మికులు సుమారు మూడేళ్లుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా సీఎం జగన్ ఒకసారి కూడా ఇక్కడకు వచ్చి సంఘీభావం తెలపకపోవడం దారుణమన్నారు. గాజువాక ఓటర్లంతా విజ్ఞతతో ఆలోచించి తనను ఎమ్మెల్యేగా, విశాఖ ఎంపీగా ఎం.శ్రీభరత్‌ను గెలిపించాలని కోరారు. జనసేన గాజువాక ఇన్‌చార్జి కోన తాతారావు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసమే కూటమి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో నాయకులు నల్లూరు సూర్యనారాయణ, కాదా శ్రీను, వేగుంట శ్రీనివాస్, పి.మురళీమోహన్, ఎం.గణపతి, అయూబ్, మూసా, నాగార్జున, రుక్మిణి, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.



66వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న పల్లా శ్రీనివాసరావు

కూటమితోనే అన్ని వర్గాలకు మేలు

గాజువాక: కూటమి విజయంతోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని టీడీపీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఇక్కడి పార్టీ కార్యాలయంలో తాపీమేస్త్రీలు, కర్షకులు పల్లాను కలిసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన రోజుల వ్యవధిలోనే అసంఘటిత కార్మిక వర్గాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో వల్ల అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. వైసీపీ అరాచక పాలనకు ప్రజలంతా తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో బాదిరెడ్డి అప్పారావు, గంగరాజు, చిన్నబ్బాయి, పిట్టా రెడ్డి, గణపతి, ప్రకాశ్, మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. కాగా 66వ వార్డులో చేపట్టిన ప్రచారంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ పాలనకు ప్రజలంతా ఓట్లతో చరమగీతం పాడాలని విజ్ఞప్తి చేశారు. కూటమి నేతలు కరణంరెడ్డి నరసింగరావు, కోన తాతారావు, ఎండీ రఫీ, వెంకటరమణ, లంకా లత, తదితరులు పాల్గొన్నారు.



86వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న పల్లా శ్రీనివాసరావు



గాజువాక పార్టీ కార్యాలయంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న శ్రీభరత్

క్రిస్టియన్లు, మైనారిటీల అభ్యున్నతికి కృషి

తెలుగుదేశం పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్

గాజువాక, మే 9: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే క్రిస్టియన్లు, మైనారిటీల అభ్యున్నతికి కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ అన్నారు. ఇక్కడి టీడీపీ కార్యాలయంలో గురువారం పాస్టర్లతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టోలో అందరికీ సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. దీనిని జీర్ణించుకోలేని వైసీపీ నేతలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గత ఎన్నికల సమయంలో వైసీపీ అబద్ధాలతో గద్దెనెక్కిందని, ఆ తర్వాత కాలంలో ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని, గడిచిన ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని శ్రీభరత్ మండిపడ్డారు. శని, ఆదివారాల్లో కూల్చడం తప్ప అభివృద్ధికి దోహదపడే నిర్మాణాలే లేవన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే ఐదేళ్ల పాటు అండగా ఉంటానన్నారు. టీడీపీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక్క వైసీపీ నేతలపై తప్ప ఐదేళ్ల కాలంలో అన్ని వర్గాల వారిపై దాడులు జరిగాయని ఆరోపించారు. ప్రశాంత రాష్ట్రాన్ని విధ్వంస రాష్ట్రంగా మార్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ 'గాజువాక' సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, నాయకులు ఉరుకూటి డేవిడ్, ధనరాజు, కృపానందం, బిల్లిగ్రాహం, ఎ.మణి, అధిక సంఖ్యలో పాస్టర్లు పాల్గొన్నారు.

వైసీపీ పాలనకు చరమగీతం పాడాలి

శ్రీనగర్: ఐదేళ్ల పాలనలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ కోరారు. 71వ వార్డు పరిధి శ్రీనగర్, అఫీషియల్ కాలనీ, సుందరయ్య కాలనీ, విశ్వేశ్వరాయరాయ నగర్‌లలో బుధవారం రాత్రి ఆయన ప్రచార ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పాలన రావాలంటే కూటమి అభ్యర్థుల గెలుపు ఆవశ్యకమన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. టీడీపీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గాజువాకలోని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తనను ఎమ్మెల్యేగా, శ్రీభరత్‌ను ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన గాజువాక ఇన్‌చార్జి కోన తాతారావు, కూటమి నాయకులు కరణం కనకారావు, పప్పు శంకరరావు, ఎ.లక్ష్మణరావు, పి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీభరత్, కోన తాతారావులకు పూలమాల వేస్తున్న నాయకులు, కార్యకర్తలు



శ్రీహరిపురంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్



ఆనంద్‌కుమార్‌కు దుశ్శాలువా కప్పి పూలమాల వేసి సత్కరిస్తున్న కాపులు

అధికారంలోకి రాగానే రూ.670 కోట్లతో గృహ సముదాయలను నిర్మిస్తాం

కాపుల ద్రోహి గణబాబు
వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం, మే 9: వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.670 కోట్లతో ఏకేసీ కాలనీలో భారీ ఎత్తున గృహ సముదాయాలను నిర్మిస్తామని, ఇక్కడి స్థలానికి బదులుగా గాజువాకలోని భూమిని పోర్టుకు అందజేస్తామని వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. శ్రీహరిపురంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో గురువారం రాత్రి కాపు, తెలగ, బలిజ, తూర్పు కాపు సంఘాల ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పోర్టు, రైల్వే, హెచ్‌పీసీఎల్ వంటి వాటితో పలు సమస్యలు ఉన్నాయని, అవి కేంద్రంతో ముడిపడి ఉన్నవని పేర్కొన్నారు. వైసీపీ సర్కారు మళ్లీ అధికారంలోకి వస్తేనే అన్ని పనులు సజావుగా సాగుతాయన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదన్నారు. హెచ్‌పీసీఎల్‌లో భారీ ఎత్తున ఉపాధి అవకాశాలున్నా.. స్థానికులకు మాత్రం అందనిద్రాక్షలా మారాయని, అందుకు కారణం పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకోవడమేనని ఆరోపించారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని కాపులందరి ద్రోహి గణబాబు అని అన్నారు. కాపులను ఎదగనివ్వకుండా అడ్డు తగలడం, గొడవలు పెట్టించడంలో ఆయన సిద్ధహస్తుడని ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. తనను గెలిపిస్తే ఆరు నెలల్లో కాపుల కోసం ఈ ప్రాంతంలో కల్యాణ మండపాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు. తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు. అనంతరం ఆనంద్‌కుమార్‌ను కాపులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పీవీ సురేశ్, గుండపు నాగేశ్వరరావు, వైసీపీ పశ్చిమ పరిశీలకురాలు ఉమారాణి, మాజీ కార్పొరేటర్ గల్లా శ్రీను, కాపు నాయకులు ఆర్.సత్యనారాయణ, జి.నాగేశ్వరరావు, అమరావతి, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమిని గెలిపించండి

» జనసేన పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు

సబ్బవరం, మే 9: రాష్ట్ర భవిష్యత్తు కోసం రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని జనసేన పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని నల్లరేగులపాలెం, నారపాడు, బాట జంగాలపాలెం, అసకపల్లి, పైడివాడఅగ్రహారం, గొటివాడ, అమృతపురం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఓటేసే ముందు ఒకసారి ఆలోచించాలని ఓటు వేయాలని కోరారు. విధ్వంసకర పార్టీకి మరోసారి ఓటేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలు శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లి 13న జరిగే ఎన్నికల్లో గాజుగ్లాసు గుర్తుపై తనకు, కమలం గుర్తుపై ఓటు వేసి సీఎం రమేశ్‌లను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటమి నేతలు బాబూరావు, ఇందలి రమణ, పడాల శ్రీను, పోతల శ్రీను, దుర్గినాయుడు, అప్పలరాజు, కన్నారావు, గండి ముత్యాల నాయుడు, సాలాపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పంచకర్ల తనయుడు ఎన్నికల ప్రచారం

పరవాడ, మే 9 : మండలంలోని గొన్నవానిపాలెంలో బుధవారం రాత్రి జనసేన పెందుర్తి అసెంబ్లీ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు తనయుడు రంగనాథ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో జనసేన అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పంచకర్ల రమేశ్‌బాబుకు గాజు గ్లాసు గుర్తుపైన, బీజేపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్‌కు కమలం గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జనసేన మహిళా విభాగం నాయకురాలు గొన్నా రమాదేవి, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పంచకర్ల తనయుడు రంగనాథ్



బాటజంగాలపాలెంలో ప్రచారం చేస్తున్న పంచకర్ల రమేశ్‌బాబు

రాష్ట్రం గాడిలో పడాలంటే చంద్రబాబు సీఎం కావాలి

టీడీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి పి.గణబాబు



62వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గణబాబు

మల్కాపురం, మే 9: ప్రస్తుతం రాష్ట్రం అనేక ఇబ్బందుల్లో ఉందని, దీనికి సీఎం జగన్మోహన్‌రెడ్డే కారణమని.. ఈ సమస్యల నుంచి రాష్ట్రం గాడిలో పడాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి పి.గణబాబు అన్నారు. 62వ వార్డులో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టోలో ఎన్నో సంక్షేమ పథకాలు ఉన్నాయని, వీటివల్ల మహిళలు మహారాణులు అవుతారన్నారు. స్థానికుడినైన తనకు నియోజకవర్గంలోని అనేక సమస్యలపై పట్టు ఉందని, వాటిని తాను మాత్రమే పరిష్కరించగలనని పేర్కొన్నారు. వైసీపీ పాలనంతా అవినీతిమయమేనని, ఆ పార్టీ నాయకులు కూడా అవినీతి సామ్రాట్‌లేనని విమర్శించారు. 13న జరగనున్న ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా మళ్లీ గెలిపించవలసిందిగా గణబాబు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా ఆయనకు స్థానిక మహిళలు పూలమాలలు వేసి మంగళ హారతులిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు మజ్జి మాలినాయుడు, కాకి పోలిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గణబాబుకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ కార్యకర్తలు, అభిమానులు

ఘనంగా గణబాబు జన్మదిన వేడుకలు

గోపాలపట్నం: పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు జన్మదిన వేడుకలను గోపాలపట్నంలోని ఆయన నివాసంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో అభిమానులు, పలువురు కార్పొరేటర్లు, టీడీపీ కార్యకర్తలు విచ్చేసి గణబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

'పెందుర్తి'లో ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

పెందుర్తి, మే 9: పెందుర్తి నియోజవర్గానికి సంబంధించి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉద్యోగులకు నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గురువారంతో ముగిసింది. మూడు రోజుల్లో 2,992 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలైనట్టు పోలింగ్ అధికారి వెంకట్ తెలిపారు. కాగా నియోజకవర్గ పరిధిలో హోమ్ ఓటింగ్‌కు సంబంధించి మొత్తం 119 ఓట్లకు గాను 116 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్టు పేర్కొన్నారు.

సినిమా గైడ్

- **బాక్ :** జగదాంబ, శ్రీరామ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీ (గాజువాక)
- **ఆ ఒక్కటి అడక్కు :** మెలోడీ, సంగం, కిన్నెర, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), లిఖిత(శ్రీహరిపురం), శ్రీకన్య-2 (గాజువాక), శ్రీకన్య సినీపోలీస్ , దుర్గ, (మధురవాడ).
- **ప్రసన్నవదనం :** శరత్, వెంకటేశ్వర-1, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం),
- **శబరి :** వెంకటేశ్వర.
- **రత్నం :** అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** రమాదేవి, మౌర్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్ :** శారద, మోహిని (గాజువాక),
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 25, టమాటా 22, వంకాయలు (తెలుపు) 20, వంకాయలు (నలుపు) 20, బెండకాయలు 30, పచ్చిమిర్చి 42, కాకరకాయలు 34, బీరకాయలు 40, ఆనపకాయ 12, కాలీఫ్లవర్ 34, క్యాబేజీ 20, క్యారెట్ 36, దొండకాయలు 27, బంగాళదుంపలు 26, అరటికాయ (పెద్దది) 6, అల్లం (పాతది) 150, మునక్కాడలు (కిలో) 28, బరబాటి 44, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 105, గోరుచిక్కుడు 32, దోసకాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 185, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 80, పొటల్స్ 40, కీరదోస 28, క్యాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 44, చిలగడదుంపలు 38, కంద 60, దేముడు చిక్కుడు 52, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	540
విజయనగరం	544
శ్రీకాకుళం	544

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	-- 133
ఫారం ధర	-- 153
విత్ స్కిన్	-- 276
స్కిన్‌లెస్	-- 286

మరికొన్ని సిటీ వార్తలు పేజీ 10లో..

స్టీల్‌ప్లాంట్ మూసివేతకు గంగవరం పోర్టు యాజమాన్యం కుట్ర

బొగ్గు సమస్యను రెండు రోజుల్లో పరిష్కరించకపోతే ఎన్నికల బహిష్కరణకు పిలుపునిస్తాం
ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకుడు వి.శ్రీనివాసరావు

కూర్మన్నపాలెం, మే 9: కేంద్ర ప్రభుత్వ కుట్రలో భాగంగా ఉక్కు కర్మాగారాన్ని మూసివేసేందుకు గంగవరం పోర్టు యాజమాన్యం యత్నిస్తుందని, అందుకే బొగ్గును స్టీల్‌ప్లాంటుకు తరలించే ప్రక్రియలో జాప్యం చోటుచేసుకుంటుందని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు ఆరోపించారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 1,183వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా కమిటీ నాయకుడు వరసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ బొగ్గు లేక ఏ క్షణాన్నైనా ఉక్కు ఉత్పత్తి ఆగిపోయే సూచనలు ఉన్నాయని, అదే జరిగితే ప్రమాదకర విష వాయువులు వెలువడే అవకాశం ఉందని భయాందోళన వ్యక్తం చేశారు. రూ.2,500 కోట్లతో ఐదు బ్యాటరీలను ఏర్పాటు చేశారని, ఇవి నిర్వీర్యమైతే భారీ నష్టం వాటిల్లుతుందన్నారు. స్టీల్‌ప్లాంటులో సాధారణ ఉష్ణోగ్రతలను మెయింటైన్ చేసేందుకు వీల్లేని స్థాయికి కోల్ నిల్వలు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గంగవరం పోర్టు వద్దకు ఉక్కు అధికారులు వెళ్లి చేతులు జోడించి వేడుకున్నా వారు బొగ్గు తరలింపునకు సుముఖత చూపకపోవడం దారుణమన్నారు. హైకోర్టు ఆదేశాలపై కలెక్టర్, ప్రజాప్రతినిధులు తమకేమీ పట్టనట్టు ఉండడం శోచనీయమన్నారు.

ఉక్కు కర్మాగార బొగ్గు సమస్యను రెండు రోజుల్లో సీఎం జగన్, వివిధ రాజకీయ పార్టీలు పరిష్కరించకపోతే ఎన్నికల బహిష్కరణకు పోరాట కమిటీ పిలుపునిస్తుందని శ్రీనివాసరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, జె.అయోధ్యరామ్, జె.రామకృష్ణ, జి.ఆనంద్, సన్యాసిరావు, గంగవరం గోపి, వేములపాటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



దీక్షా శిబిరంలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు



ఎఫ్ఎస్ఎస్ఏఐ అసిస్టెంట్ డైరెక్టర్ నాగేంద్రనాథ్ నుంచి అవార్డు అందుకుంటున్న హోమీబాబా ఆస్పత్రి డైరెక్టర్ ఉమేశ్ మహంతిశెట్టి

హోమీబాబా కేన్సర్ ఆస్పత్రికి అవార్డు

అగనంపూడి, మే 9: ఇక్కడి హోమీబాబా కేన్సర్ ఆస్పత్రి, పరిశోధన కేంద్రానికి ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫస్సే) నుంచి ప్రతిష్ఠాత్మకమైన ఈట్‌రైట్ క్యాంపస్ అవార్డు లభించింది. ఈ మేరకు నగరంలో జరిగిన కార్యక్రమంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ (టెక్నికల్) చిలుమూరి నాగేంద్రనాథ్ చేతుల మీదుగా ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ ఉమేశ్ మహంతిశెట్టి అవార్డును అందుకున్నారు. ఆస్పత్రిలో రోగులు, సందర్శకులు, సిబ్బందికి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడంతో పాటు ఆహార భద్రత, పరిశుభ్రత, ఉన్నత ప్రమాణాలను పాటించడం వల్ల ఈ అవార్డు వరించినట్టు డాక్టర్ ఉమేశ్ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో ఆస్పత్రి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

'విశాఖ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం'

కూర్మన్నపాలెం, మే 9: విశాఖ అభివృద్ధి కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ సతీమణి తేజస్విని అన్నారు. 87వ వార్డు పరిధి కణితిలో గురువారం రాత్రి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్, మాజీ కార్పొరేటర్ గొర్లె వెంకునాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విశాఖపట్నం ఐటీ హబ్‌గా మారాలన్నా, ఉక్కు కర్మాగారం కోసం భూములిచ్చిన నిర్వాసితులకు న్యాయం జరగాలన్నా, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగాలన్నా, ఏపీ రాజధాని ఇదీ అని ప్రతి ఆంధ్రుడు తలెత్తుకుని చెప్పాలన్నా ఎంపీగా శ్రీభరత్‌ను, ఎమ్మెల్యేగా పల్లా శ్రీనివాసరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అధికార పార్టీ ప్రలోభాలకు ఓటర్లు లొంగవద్దన్నారు. వైసీపీకి ఒక్క చాన్స్ ఇచ్చి అందరూ తప్పు చేశారని, మరోసారి అవకాశం ఇవ్వొద్దని వేడుకున్నారు. చంద్రబాబు సీఎం అయితేనే స్వర్ణాంధ్ర సాకారమవుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు విజయరామరాజు, రాజన్ రాజు, ఎల్.సోంబాబు, ఎస్.కనకరాజు, భాస్కరరాజు, శ్రీనివాసవర్మ, సురేశ్, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇండియా కూటమిని గెలిపించండి

సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు జేవీ రాఘవులు

ఉక్కుటౌన్‌షిప్, మే 9: ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛను పరిరక్షించుకునేందుకు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించవలసిందిగా సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు జేవీ రాఘవులు కోరారు. ఇక్కడి బెస్ట్ వెస్ట్రన్ హోటల్‌లో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ మరోసారి అధికారం ఇవ్వాలని, బీజేపీ, జనసేనతో జతకట్టి టీడీపీ అధికారంలోకి రావాలని పోటీ పడుతున్నాయని, అయితే ఈ రెండు పార్టీలు బీజేపీ తొత్తులని విమర్శించారు. రాష్ట్రంలో ఈ రెండు పార్టీలకు ఓట్లు వేస్తే కేంద్రంలోని బీజేపీకి వేసినట్టేనన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో ఈ రెండు పార్టీలను నమ్ముకునే కంటే ఉద్యమాన్ని నమ్ముకోవడమే మంచిదని రాఘవులు సూచించారు. ఇండియా కూటమి విజయం సాధిస్తే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదన్నారు. సీఎం జగన్ తనవల్లే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాలేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని రాఘవులు ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఇండియా కూటమి విశాఖ ఎంపీ అభ్యర్థి సత్యారెడ్డి, గాజువాక అభ్యర్థి ఎం.జగ్గునాయుడు, కార్పొరేటర్ స్టాలిన్, సీఐటీయూ ఉక్కు గౌరవాధ్యక్షుడు అయోధ్యరాం, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న రాఘవులు

ఉక్కు పరిరక్షణకు సీపీఎం అభ్యర్థిని గెలిపించండి

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం సీపీఎం గాజువాక అభ్యర్థి జగ్గునాయుడును గెలిపించాలని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రధాన గేటు వద్ద నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మూడేళ్లగా ఉక్కు కర్మాగారంపై ప్రైవేటీకరణ కత్తి ఉందని, దీంతో ప్లాంట్ తీవ్ర ఇబ్బందికర పరిస్థితుల్లోకి వెళ్లిపోయిందన్నారు. జగన్ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌కు చెందిన గనులను రెన్యూవల్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బి.గంగారావు, నాయకులు సీహెచ్ నరసింగరావు, ఎస్.రామారావు, డి.ఆదినారాయణ, జె.అయోధ్యరాం, కుమార్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

అదీప్‌రాజ్‌కు చేదు అనుభవం

పెందుర్తి-రూరల్, మే 9: ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి మండలంలోని చింతల అగ్రహారం, లక్ష్మీపురం, గవరపాలెం కాలనీ, చీమలాపల్లి గ్రామాల్లో వైసీపీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పర్యటించారు. ఇందులో భాగంగా చింతలఅగ్రహారంలో అదీప్‌రాజ్‌కు చేదు అనుభవం ఎదురైంది. ఇక్కడి రామాలయం వద్దకు ఎమ్మెల్యే తన అనుచరులతో రాగానే తెలుగుదేశం పార్టీ కార్యకర్త పి.పెద్దినాయుడు, ఆయన కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వాహనానికి అడ్డంగా నిలిచారు. తమ గ్రామానికి ఎలాంటి అభివృద్ధి చేయనందున అదీప్‌రాజ్ ఇక్కడకు రావాల్సిన అవసరం లేదంటూ నిరసన వ్యక్తం చేశారు. ప్రచారానికి వచ్చిన వారిని అడ్డుకోవడం మంచి పద్ధతి కాదని ఎమ్మెల్యే బదులిచ్చారు. ఈలోగా స్థానికులు కల్పించుకుని నిరసనకారులను పక్కకు పంపించడంతో అదీప్‌రాజ్ ముందుకు సాగారు.



వన్‌టౌన్‌లో చేస్తున్న ప్రచారంలో వంశీకృష్ణ, విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సతీమణి తేజస్విని



అభివాదం చేస్తున్న సినీనటి నమిత

చిరు వ్యాపారులకు న్యాయం చేస్తా

» దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్

పూర్ణామార్కెట్, మే 9: వైసీపీ పాలనలో సమస్యలు ఎదుర్కొంటున్న చిరు వ్యాపారులను కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే వారికి అన్ని విధాలుగా అండదండలందిస్తామని జనసేన దక్షిణ నియోయకవర్గ అభ్యర్థి వంశీకృష్ణ హామీ ఇచ్చారు. గ్రేటర్ 35వ వార్డులో ఆయన పలు ప్రాంతాల్లో పర్యటించారు. వీధుల్లో కుల సంఘాల పెద్దలను కలసి కూటమి అభ్యర్థులకు ఓటేయాలని అభ్యర్థించారు. వైసీపీ ప్రలోభాలకు లోనైతే భవిష్యత్తు మరింత అంధకారవుతుందని హెచ్చరించారు. పూర్ణామార్కెట్ వద్ద ఫుట్‌పాత్‌లపై టిఫిన్, నూడిల్స్ దుకాణాల వద్ద వ్యాపారులతో మాట్లాడారు. తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరావు, టీడీపీ వార్డు అధ్యక్షుడు బుచ్చారామిరెడ్డి, పూర్ణామార్కెట్ శ్రీవరసిద్ధి వినాయక వర్తసంఘం కార్యదర్శి గంగాడ గోవింద్. నందమూరి అభిమానులు పాల్గొన్నారు. వైసీపీ పాలనలో అధోగతిపాలైన రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే కూటమి అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సతీమణి తేజస్విని కోరారు. గురువారం 37వ వార్డు పరిధిలోని రెల్లివీధి, కొత్తఅగ్రహారం, గొల్లవీధి, జాలరిపేట తదితర ప్రాంతాల్లో వంశీకృష్ణ, ఆమె ప్రచారం చేశారు. ఈసందర్భంగా తేజస్విని మాట్లాడుతూ, విశాఖ ప్రగతి పథం, మత్స్యకార గ్రామాల అభివృద్ధి, మహిళల సంక్షేమం కూటమితో సాధ్యమన్నారు. మత్స్యకార సంఘ నేత వలిశెట్టి తాతాజీ పాల్గొన్నారు.

జనాలపై సీఎం జగన్ మోయంలేని భారం: ప్రజాగళంలో వంశీకృష్ణ

ముఖ్యమం త్రి జగన్ బటన్‌లు నొక్కేందుకే ఉన్నారని దక్షిణం జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస ఎద్దేవా చేశారు. సీతంపేట కూడలి దుర్గాగణపతి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. చెత్తపన్ను, ఆస్తి పన్ను పెంపుతో ప్రజలపై మోయలేని భారం వేశారన్నారు. ప్రజలకు తమ ఆస్తులపై హక్కు లేని విధంగా యాక్ట్ తీసుకువచ్చారన్నారు. ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకివచ్చిన జగన్‌అభివృద్ధిని పదేళ్ల వెనక్కి తీసుకుపోయారన్నారు. ధర లు పెంచారన్నారు.

కూటమితోనే అభివృద్ధి: సినీనటి నమిత

డాబాగార్డెన్స్/ అల్లిపురం: తెలుగుదేశం, జనసేన , బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని బీజేపీ తమిళనాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు , సినీనటి నమిత ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.విజయానందరెడ్డి ఆధ్వర్యంలో ఏన్డీఏ అభ్యర్థులకు మద్దతుగా 31, 33వ వార్డుల్లోని సౌత్‌జైల్‌రోడ్డు నుంచి డాల్ఫిన్ హోటల్, అల్లిపురం, నీలమ్మచెట్టు తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.

అరాచక పాలనను అంతమొందిద్దాం

» ఉత్తర నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విష్ణుకుమార్ రాజు

సీతంపేట, డాబాగార్డెన్స్ మే 9: ఉత్తర నియోజకవర్గంలో వైసీపీ నేతల అరాచకపాలన సాగుతోందని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెనుమత్స విష్ణుకుమార్‌రాజు విమర్శించారు. గురువారం సాయంత్రం సీతంపేట కూడలిలోని దుర్గాగణపతి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రజాగళం సభలో ఆయన తనదైన శైలిలో మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో ఉత్తర నియోజకవర్గంలో అందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులు చేపట్టిన విషయం ప్రజలకు తెలుసునన్నారు. అలాగే, భూ కబ్జాలతో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసింది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డేనని విమర్శించారు. విశాఖను అభివృద్ధి చేస్తామని చెప్పి రాష్ట్రంలో ఒక్క పరిశ్రమ కూడా రానివ్వకుండా చేశారన్నారు. చంద్రబాబును ఎయిర్‌పోర్టులో అడ్డుకుని గుడ్లు, వాటర్ బాటిళ్లతో కొట్టి అవమానించిన, అలాగే, విశాఖలో పవన్ కల్యాణ్ యాత్రను అడ్డుకున్ననేతగా ఉత్తరంలో వైసీపీ తరపున పోటీచేస్తున్న కేకే రాజును అందరికీ తెలిసిన విషయమేనని గుర్తుచేశారు.అటువంటి దౌర్యనాలకు పాల్పడిన వ్యక్తికి ఓటు వేస్తే అరాచకం, రౌడీయిజమే మిగులుతుందని హెచ్చరించారు. అనుభవం గల చం ద్రబాబు నాయకత్వం అవసరన్నారు. కూటమి అభ్యర్థిగా తనకు కమలం గుర్తుపై ఓటు వేసి అసెంబ్లీకి పంపించాలన్నారు. విశాఖ ఎంపీగా పోటీ చేస్తున్న శ్రీభరత్‌ను గెలిపించాలని కోరారు.

జగన్ పాలనలో విశాఖలో రౌడీయిజం..: శ్రీభరత్

గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం విశాఖలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని,నగరంలో రౌడీయిజం, గూండాయిజం మాత్రం పుట్టుకువచ్చిందని ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ పేర్కొన్నారు. 2014లో కూటమి అభ్యర్థిగా గెలిచిన విష్ణుకుమార్‌రాజు నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలతోపాటు ప్రజలకు చేరువగా ఉన్నారని తెలిపారు. 2020లో విశాఖ ఎయిర్‌పోర్టుకు వచ్చిన చంద్రబాబును ఇక్కడ ఉత్తర వైసీపీ అభ్యర్థి కేకే రాజు ఎంతటి దాడికి పాల్పడ్డారో అందరికీ తెలిసిన విషయమే అన్నారు. అదే విధంగా పవన్ కల్యాణ్‌ను సైతం విశాఖలో బంధించిన సంఘటనను ఇంకా ప్రజలు మర్చిపోలేదన్నారు. ఇక్కడ పరిశ్రమలు రాకుండా సర్వనాశనం చేశారన్నారు. టీడీపీ పాలనలో వచ్చిన లూలూమాల్‌ను తరలించిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. ఇప్పుడు నిర్మిస్తున్నఇనార్బిట్‌మాల్ తాము తెచ్చినట్టు చెప్పుకుంటున్న ఆపార్టీ నాయకులు దానికి కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్ అని శ్రీభరత్ వివరించారు. కూటమి గెలిపిస్తే.. విశాఖలో ఉద్యోగావకాశాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సభఅనంతరం టీడీపీ ఉత్తరం ఇన్‌చార్జి నజీర్ ముస్లిం పద్ధతిలో చంద్రబాబుకు టోపీ తొడిగిసన్మానం చేశారు. పసుపులేటి ఉషాకిరణ్ శాలువతో సన్మానించారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శివిజయ్‌కుమార్ వ్యవహరించి నేతలు, కార్యకర్తలను ఉత్సాహపరిచారు. సభా ప్రాంగాణంలో విష్ణుకుమార్ రాజు కుమార్తె శ్యామలా దీపిక, సునీల్ అగర్వాల్, టీడీపీ అధ్యక్షుడు నమ్మి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు ప్రజాగళం సభలో మాట్లాడుతున్న విష్ణుకుమార్‌రాజు

19న శాంతినగర్‌లో దుర్గమ్మ జాతర

అక్కయ్యపాలెం, మే 9 : గ్రేటర్ 46వ వార్డు కైలాసపురం రోడ్డు శాంతినగర్‌లోని దుర్గమాంబ జాతర మహోత్సవం ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త ఎరిపిల్లి అప్పారావు తెలిపారు. జాతర రోజు అమ్మవారికి ఉదయం ఆరు గంటల నుం చి పసుపు కుంకుమలతో విశేష అభిషేకాలు జరుగుతాయని పేర్కొన్నారు. సాయంత్రం అమ్మవారిఘటాల ఊరేగింపు ఉంటుందన్నారు. ఈసం దర్భంగా సినీ సంగీతవిభావరి ఉంటుందని చెప్పా రు.



అమ్మవారు



55వ వార్డు ప్రచారంలో కేకే రాజు



ఎన్‌జీజీఓస్ కాలనీ సంక్షేమ సంఘ సభ్యులతో సమావేశం

అందుబాటులో ఉంటా...ఆదరించండి

» ఉత్తర నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కేకే రాజు

కంచరపాలెం, మే 9: ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే.. అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని ఉత్తర వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు విజ్ఞప్తి చేశారు. జీవీఎంసీ 55వ వార్డు పరిధి ధర్మానగర్‌లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తనకు పదవిలేకున్నా.. గత ఐదేళ్లుగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేసినట్టు చెప్పా రు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే రుణపడి ఉంటానన్నారు.అర్హులందరికీ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చుతానన్నారు. వార్డు కార్పొరేటర్ శశికళ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి కేపీ రత్నాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్‌జీజీఓస్ కాలనీ ప్రతినిధులతో సమీక్ష

మాధవధార; ఉత్తర నియోజకవర్గ అభివృద్ధి, గత ఐదేళ్ల పాలనలో జరిగిన ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసీపీ అభ్యర్థి కేకే రాజు సూచించారు. 49వ వార్డు మురళీనగర్ ఎన్‌జీజీఓస్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో గురువారంసమీక్ష సమావేశం నిర్వహించారు. కాలనీ ప్రెసిడెంట్ పార్వతీశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ పి.బలరాం, కార్యవర్గ సభ్యులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 175 అసెంబ్లీ స్థానాలు గెలవాలన్న సీఎం ఆకాంక్షను నెరవేర్చేలా కృషి చేయాలన్నారు. సీఎం చేపడుతున్న ప్రగతి పనులు నిర్విరామంగా కొనసాగాలంటే, తిరిగి వైసీపీ అధికారంలోకి రావాలని రాజు అన్నారు.

చంద్రబాబుతోనే హిందూ ధర్మ పరిరక్షణ

» సాధు హిందూ పరిషత్ ప్రతినిధి శ్రీనివాసానంద సరస్వతి



బ్రోచర్ విడుదల చేస్తున్న సంఘాల నాయకులు

మహారాణిపేట, మే 9: ఆంధ్రప్రదేశ్‌లో హిందూ దేవాలయాలు, హిందూ ధర్మాన్ని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మాత్రమే పరిరక్షించగలరని ఆంధ్రప్రదేశ్ సాధూ పరిషత్ ప్రతినిధి స్వామీజీ శ్రీనివా సానంద సరస్వతి అన్నారు. గురువారం విశాఖ పర్యట నకు వచ్చిన చంద్రబాబునాయుడును మఠాధిపతులు, పీఠాధిపతులు, స్వామీజీలు కలసి సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం చం ద్రబాబుకు సాధ్యమని, అందువల్ల ఆయన ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈనేపథ్యంలో కూటమికి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.చంద్రబాబుకు స్వామీజీలు ఆశీర్వచనాలు అందించారు.

వ్యక్తి మృతికి బాధ్యులైన నిందితులకు యావజ్జీవ జైలు

విశాఖపట్నం (లీగల్) మే 9: మద్యానికి డబ్బులివ్వలేదని ఒక వ్యక్తిని కొట్టి తీవ్రంగా గాయపరిచి ఆయన మృతికి కారణమైన ముగ్గురికి యావజ్జీవ కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున జరిమానా విధిస్తూ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఎం. వెంకటరమణ గురువారం తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో ఏడాది పాటు జైలు శిక్ష ఉంటుందని పేర్కొన్నారు. ప్రత్యేక పబ్లిక్‌ప్రాసిక్యూటర్ అందించిన వివరాలివి.. మృతుడు బండా దేవుడు (43) కంచరపాలెం దరి సంజీవయ్య కాలనీ-2లో నివశిస్తుండేవారు. కంకటాల సిల్క్స్‌లో డ్రైవర్‌గా పనిచేశారు. 2013 అక్టోబరు ఒకటో తేదీన దేవుడు తన ఇంటి నుంచి విధులకు బయలుదేరగా, మార్గమధ్యలో నిందితులు పావడ మధు, మట్టా సోమశేఖరరాజు, లింగాల అఖిల్ కలిసి తమకు మద్యం తాగడానికి డబ్బులివ్వాలని అడిగారు. తనవద్ద డబ్బులు లేవని దేవుడు సమాధానమివ్వడంతో ఆ ముగ్గురూ కలిసి అతనిని పిడిగుద్దులతో పొట్టపై గాయపరిచారు. దీంతో అదే రోజు రాత్రి కేజీహెచ్‌లో దేవుడు చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో భార్య పార్వతి ఫిర్యాదు మేరకు కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు.

వైసీపీని చిత్తుగా ఓడించాలి

» సైరా రెడ్డి, మాలల ఐక్యవేదిక, దళిత బహుజన ఫ్రంట్ నేతలు



బ్రోచర్ విడుదల చేస్తున్న నాయకులు

సీతంపేట, మే 9: ఐదేళ్ల పాలనలో దళిత, బహుజనులకు, అగ్రవర్ణ నిరుపేదలకు తీరని ద్రోహం చేసిన వైసీపీని చిత్తుగా ఓ డించాలని అఖిల భారత సైరా రెడ్డి సంక్షేమం సంఘం, మాలల ఐక్యవేదిక, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు పిలుపునిచ్చారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో 'వైసీపీని ఓడిద్దాం- అమరావతిని నిర్మిద్దాం' పేరిట రూపొందించిన బ్రోచర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత, బహుజన ఫ్రంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేశం భాగ్యరావు మాట్లాడుతూ, దళితులకు చెందిన 27 సంక్షేమ పథకాలు రద్దుతోపాటు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను నవరత్నాలకు మళ్లించి జగన్ మోసగించారన్నారు. అఖిల భారత సైరా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డీఎన్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో అగ్రవర్ణాల పేదలకు అన్ని విధాలా అన్యాయం చేశారన్నారు. మద్యం ని షేధించి ఓట్లు అడుగుతానన్న జగన్ ఎలా ఈ ఎన్నికల్లో ప్రజల ముం దుకురాగలుగుతున్నారన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాలమహానాడు వ్యవస్థాపక కన్వీనర్ డాక్టర్ దాకే సువర్ణరత్నం, మాల మహానాడు సిటీ అధ్యక్షుడు బొచ్చ రామసూర్య పాల్గొన్నారు.

ఉత్సవానికి వేళాయె...

... 5వ పేజీ తరువాయి

సుప్రభాత సేవతో స్వామిని మేల్కొలుపుతారు. ఆ తరువాత వేద మంత్రోచ్చారణల నడుమ ఆలయ వైదికలు వెండి బొరిగెలతో స్వామి వారిపై ఏడాది పొడవునా కప్పబడి ఉండే చందనం తొలగిస్తారు. అనంతరం సుమారు మూడు గంటలకు ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు దర్శనం కల్పిస్తారు. నాలుగు గంటల నుంచి సాధారణ భక్తులకు దర్శనాలు కల్పించాలని నిర్ణయించారు. భక్తుల దర్శనాల అనంతరం రాత్రి సంప్రదాయపరులైన శ్రీవైష్ణవస్వాములచే సహస్ర ఘటాలతో పవిత్ర గంగధార జలాలతో, పంచామృతాలతో, ఫలరసాలతో అభిషేకాలు జరుపుతారు. ఆ కార్యక్రమం పూర్తయిన తరువాత తొలివిడత మూడు మణుగుల చందనాన్ని స్వామికి అర్చకులు సమర్పిస్తారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను దేవదాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికల్ వలవెన్ సమర్పించనున్నారు. చందనోత్సవానికి సుమారు లక్షకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నట్టు అంచనా వేసిన అధికారుల బృందం జిల్లా కలెక్టర్ డా.ఎం.మల్లికార్జున పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తోంది. భక్తుల కోసం ప్రత్యేకంగా క్యూ మార్గాలను ఏర్పాటుచేశారు. తాగునీరు సరఫరా, పారిశుధ్య నిర్వాహణ, రవాణా సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకున్నారు.

వైసీపీకి ఇబ్బందే

... 5వ పేజీ తరువాయి

కీలకంగా మారుతుందని ప్రతి ఎన్నిక రుజువుచేసింది. మొత్తం ఓటర్లలో ఉద్యోగుల శాతం ఒక శాతం వరకూ ఉండవచ్చుగానీ..వారి కుటుంబ సభ్యులు, మిత్రులు, బంధువులు కలిపితే ఐదారు శాతం ఉంటారని అంచనా. ఈ నేపథ్యంలో విశాఖ జిల్లాలో ఓటు ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సర్వీస్‌లో ఉన్నవారు 13,076 మందిగా ఎన్నికల విభాగం వివరించింది. తరువాత వీరి సంఖ్య 15,450కు పెరిగింది. జిల్లాలో మొత్తం ఓటర్లు 20,12,373 మంది. అంటే ఉద్యోగులు 0.76 శాతం అన్నమాట. ఇంకా పోస్టల్ బ్యాలెట్ రాని ఉద్యోగులతో కలిపితే ఒక శాతంగా ఉంటారు. ప్రతి ఉద్యోగి ఇంట్లో కనీసం రెండు ఓట్లు ఉంటాయి. ఇంకా బంధువులు ఉంటారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు 20 వేల మంది (ఒక శాతం), జిల్లాలో పింఛన్‌దారులు 19 వేల మంది (ఒక శాతం కంటే కొంచెం తక్కువ) ఉన్నారు. వారి ఇంట్లో కనీసం రెండు ఓట్లు ఉన్నాయనుకుంటే మరో రెండు శాతం ఉంటారు. ఈ లెక్కన ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేస్తే ఫలితాలు తారుమారవుతాయని ఉపాధ్యాయ సంఘ నేత ఒకరు వ్యాఖ్యానించారు. 'మనమేమిటో ఓటు ద్వారా చూపించాం... రేపు కుటుంబ సభ్యులు, మిత్రులు, తెలిసిన వారికి చెప్పాలి..ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయించాలి..' అంటూ పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసి ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల శిక్షణకు హాజరైన ఉద్యోగులు ఒకరితో మరొకరు తమ మనసులో మాటలు పంచుకున్నారు. ఒకటో తేదీన జీతం, పింఛన్ తీసుకోవడం ఉద్యోగి/రిటైర్డ్ ఉద్యోగి కోర్కె. అటువంటిది వైసీపీ ప్రభుత్వ హయాంలో జీతం/పెన్షన్ ఎప్పుడు చేతికందుతాయో తెలియని పరిస్థితి నెలకొందని, అందుకే ఈ ప్రభుత్వాన్ని సాగనంపాలని నిర్ణయించుకున్నట్టు ఒక టీచర్ వ్యాఖ్యానించారు. తమతోపాటు కుటుంబ సభ్యులు కూడా గడచిన మూడేళ్లుగా అనేక ఇబ్బందులు పడ్డారని, అంతా వైసీపీకి వ్యతిరేకంగా ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని మహిళా టీచర్ ఒకరు అన్నారు. ప్రభుత్వంపై కసి, కోపం లేకపోతే మండుటెండను లెక్కచేయకుండా ఓటు వేసేందుకు ఎందుకు వస్తామని ప్రశ్నించారు. కాగా పోస్టల్ బ్యాలెట్‌పై రాష్ట్రస్థాయిలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు జిల్లాలో ఆయా సంఘాల బాధ్యులకు ఫోన్ చేసి వాకబుచేశారు. ఎక్కువమంది ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేశారని పలువురు జిల్లా నేతలు రాష్ట్ర నేతలకు నివేదించినట్టు చెబుతున్నారు.

ఓటుకు నోటు

... 5వ పేజీ తరువాయి

మూడు రోజులు మాత్రమే గడువు ఉండడంతో బుధవారం అర్ధరాత్రి నుంచే ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నగర పరిధిలోని కొన్ని నియోజకవర్గాల్లో ఓటుకు రూ.2,500 చొప్పున పంపిణీ చేస్తుండగా, మరికొన్ని నియోజకవర్గాల్లో రూ.మూడు వేలు చొప్పున పంపిణీ చేస్తూ ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేస్తామని మాట ఇవ్వాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా కొంతమంది ఓటర్లు మాత్రం 'ఓటు వేస్తామని నమ్మితేనే డబ్బులు ఇవ్వండి. నమ్మకం లేకపోతే ఇవ్వకండి. అంతేగానీ మాట ఇవ్వాలని అడగడం సరికాదంటూ' అభ్యంతరం చెబుతున్నారు. అటువంటి సందర్భంలో మాత్రం డబ్బులు పంపిణీ చేస్తున్న వార్డు స్థాయి నేతలు, పోటీలో అభ్యర్థులకు సంబంధించిన మనుషులు మాట తమాయించుకుని 'అలాగని కాదు. మీరంతా ఓటు వేస్తారని నమ్మకం ఉంది కాబట్టే డబ్బులు ఇస్తున్నాం. ఇంకోలా భావించవద్దంటూ' బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారు. ఇదిలావుంటే ఓటర్లకు డబ్బులు పంపిణీ కార్యక్రమం గురువారం ఉదయం నుంచి ప్రతి 20 నుంచి 50 ఏళ్లకు ఒకచోట ఏర్పాటుచేస్తున్నారు. ముందుగా ఒక బృందం ఆ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేస్తోంది. ఆ స్లిప్పులను తీసుకుని ఫలానాచోటకు వెళితే అక్కడ డబ్బులు ఇస్తారని చెబుతుంది. ఓటర్లు తమ ఇంట్లో ఓటర్లకు సంబంధించిన స్లిప్పులు, ఓటరు గుర్తింపు కార్డులను తీసుకుని వారు చెప్పిన చోటకు వెళుతున్నారు. అక్కడ పోటీలో ఉన్న అభ్యర్థికి చెందిన మనిషితోపాటు స్థానికంగా ఉండే పార్టీ నాయకుడు కలిసి స్లిప్పులు చూసి, తమ జాబితాలో వారి వివరాలను నమోదు చేసుకున్న తర్వాత ఓటుకు రూ.2,500, కొన్నిచోట్ల రూ.మూడు వేలుచొప్పున అందజేస్తున్నారు. డబ్బుల కోసం ఒకేసారి అందరూ వచ్చేస్తుండడంతో పంపిణీ చేస్తున్న చోట రద్దీ నెలకొంటోంది. పట్టపగలే డబ్బులు పంపిణీ కార్యక్రమం జరుగుతున్నాసరే కనీసం పోలీసులుగానీ, ఎన్నికల ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలుగానీ అటువైపు కన్నెత్తి చూడకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

కార్మికులతో చర్చలు ఫలించలేదు

... 5వ పేజీ తరువాయి

చేశామని పేర్కొంది. స్టీల్‌ప్లాంటుకు తక్షణమే బొగ్గు సరఫరా పునరుద్ధరించాలని హైకోర్టు ఆదేశం ఇచ్చి వారం రోజులు అవుతున్నా పోర్టు, కార్మికులు దానిని అమలు చేయలేదు. దీంతో స్టీల్‌ప్లాంటు అధికారుల సంఘం కోర్టు ధిక్కారం పిటిషన్ వేసింది. దీనిపై పోర్టు, కార్మికులు, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, చీఫ్ సెక్రటరీలకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. దీనికి సమాధానం చెప్పుకోవడానికి, తాము చర్చలు జరపామని కోర్టుకు వెల్లడించడానికే అదానీ పోర్టు ప్రతినిధులు పత్రికలకు ప్రకటన జారీ చేశారని, కానీ వారు ఒక్క మెట్టు కూడా కిందికి దిగి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఒక్క హామీ కూడా ఇవ్వలేదని కార్మిక సంఘాలు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నాయి.

మేటి నగరంగా విశాఖ

... 5వ పేజీ తరువాయి

పాత్ర ఉండడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. అదే స్థాయిలో విశాఖను అభివృద్ధి చేయడమే కాకుండా అన్ని వర్గాలు జీవించేలా, అత్యంత నివాసయోగ్యమైన నగరంగా మారుస్తానని పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి సీతంపేట జంక్షన్‌లో జరిగిన సభలో పాల్గొన్న చంద్రబాబునాయుడు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే విశాఖ అభివృద్ధి, ఉపాధి, శాంతిభద్రతలు, ప్రజలకు రక్షణ వంటి అనేక అంశాలకు సంబంధించి అనర్గళంగా మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు తరువాత నగరంలో శాంతిభద్రతలకు పెద్దపీట వేసి ప్రజాస్వామ్యం పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. విశాఖ ఎయిర్‌పోర్టులోకి రౌడీలను తీసుకువచ్చి, తనను అడ్డుకున్న వ్యక్తి విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, అటువంటి రౌడీలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాదర్బార్ నిర్వహించేందుకు వచ్చిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను నగర బహిష్కరణ చేసిన వైసీపీ పాలకులు నగరంలో అనేక అరాచకాలకు పాల్పడ్డారన్నారు.

దోచుకునేందుకే బొత్స రాక

బొత్స కుటుంబం రాజకీయాల్లో ఉండి విజయనగరాన్ని దోచుకున్నారని, ప్రస్తుతం విశాఖను దోచుకునేందుకు తన భార్యను ఇక్కడ ఎంపీ అభ్యర్థిగా పోటీకి నిలిపారని చంద్రబాబు ఆరోపించారు. ఐదేళ్లుగా విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి ఉత్తరాంధ్రను దోచుకుంటున్నా కేవలం మంత్రి పదవి కోసమే బొత్స పల్లెత్తు మాట అనలేదని ఆరోపించారు.

కాలుష్య నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక

విశాఖ పోర్టు కారణంగా నగరంలో బొగ్గు ధూళి రేగి ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతోందని చంద్రబాబు ఆందోళన వ్యక్తంచేశారు. పోర్టు కాలుష్యం నియంత్రించేందుకు గతంలోనూ పలు చర్యలు తీసుకున్నామని, ఈ సారి కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు సమగ్ర ప్రణాళిక అమలు చేస్తామన్నారు. విశాఖ ఉత్తర, తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లోని కొండవాలు ప్రాంతాల్లో రక్షణ గోడలు నిర్మించి నివాసితులకు రక్షణ కల్పిస్తామన్నారు. నగరంలో అస్తవ్యస్తంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పూర్తి చేస్తామని, గుంతల రోడ్లను సుందరంగా మారుస్తామన్నారు. తన హయాంలో నిర్మించిన టిడ్కో, హుద్‌హుద్ ఇళ్లు అర్హులైన పేదలకు అందిస్తామని, గూడు లేని ప్రతి పేదోడికీ నివాస స్థలం ఇస్తామన్నారు. ప్రధాని నరేంద్రమోదీ దేశంలో నాలుగు కోట్ల ఇళ్లు మంజూరుచేశారని, అందులో నుంచి నగరానికి భారీగా ఇళ్లు తీసుకువస్తామన్నారు. గతంలో విశాఖలో 65 శాతం మాత్రమే పోలింగ్ జరిగిందని, ఈనెల 13న జరగనున్న పోలింగ్‌లో 95 శాతం మంది ఓటేయాలని చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. ఎండ ఉందని ఇంట్లో కూర్చుంటే మీ జీవితం...మీ బిడ్డల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. ఓటు ద్వారానే మనందరి భవిష్యత్తు బాగుపడుతుందన్నారు. ఓటు వేయకపోతే ప్రభుత్వాలను అడిగే హక్కు ఉండదని స్పష్టంచేశారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి మార్పునకు నాంది పలకాలని పిలుపునిచ్చారు.

కూటమి అభ్యర్థుల పరిచయం

విశాఖ పార్లమెంటు, శాసనసభ ఎన్నికల్లో కూటమి తరపున పోటీచేస్తున్న అభ్యర్థులను టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజలకు వినూత్నంగా పరిచయం చేశారు. విశాఖ పార్లమెంటుకు పోటీచేస్తున్న శ్రీభరత్‌ను పరిచయం చేస్తూ..విద్యావంతుడు, యువకుడు...గతంలో కొద్దితేడాతో ఓడిపోయారు. ఈసారి రికార్డు మెజార్టీ ఇవ్వాలన్నారు. విశాఖ ఉత్తర నుంచి పోటీచేస్తున్న విష్ణుకుమార్‌రాజు 2014 నుంచి 2019 వరకు ఎమ్మెల్యేగా ఉన్నారని, సమయస్ఫూర్తి కలిగిన వ్యక్తి, మంచివాడని, దక్షిణం నుంచి వంశీకృష్ణ శ్రీనివాస్ ఎమ్మెల్సీ పదవిని వద్దనుకుని జనసేనలో చేరి బరిలో నిలిచారన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్‌కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అందుకే వంశీ కోసం గాజు గ్లాస్‌కు ఓటేసి గెలిపించాలన్నారు. భీమిలి నుంచి సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు పోటీచేస్తున్నారు. గతంలో అక్కడే ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆయన గెలుపు ఖాయం..అయితే మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. తూర్పు ఎమ్మెల్యేగా నాలుగోసారి బరిలో ఉన్న వెలగపూడి రామకృష్ణబాబు ప్రజల మనిషి...కాలినడకన పర్యటిస్తారు...అందరివాడిగా పేరు తెచ్చుకున్నారు...ఆయన్ని మరోసారి గెలిపించండంటూ కోరారు. పశ్చిమ నుంచి గణబాబు పోటీచేస్తున్నారు...ఆయన తండ్రి టీడీపీలో ఎంపీగా పనిచేశారు. విలువలతో ఉన్న కుటుంబం అది. క్రమశిక్షణతో మెలిగే గణబాబును గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈనెల 13న ప్రతి ఒక్కరు ఓటు వేస్తామని సభకు హాజరైన వారితో ప్రమాణం చేయించారు.


ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌ను సత్కరిస్తున్న మావూరి వెంకటరమణ, పక్కన తూర్పు అభ్యర్థి వెలగపూడి

కూటమితోనే యువతకు ఉద్యోగాలు

ఎంపీ అభ్యర్థి ఎం. శ్రీభరత్

వెంకోజీపాలెం, మే 9 : యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూటమి ప్రభుత్వం ఏర్పాటుతోనే సాధ్యమని విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ అన్నారు. గురువారం ఆయన వెంకోజీపాలెం సీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో తూర్పు అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబుతో కలిసి షాపింగ్ మాల్స్‌లో పని చేసే ఉద్యోగులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలన వల్ల విశాఖలో అన్ని వ్యాపారాలు దెబ్బతిన్నాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం లూలు మాల్ ద్వారా ఐదు వేల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించగా వైసీపీ ప్రభుత్వం దాన్ని కూడా వెళ్లగొట్టిందన్నారు. ఉన్నత విద్య పూర్తి చేసేవారు ఏటా 3 లక్షల మంది బయటకు వస్తుండగా ఐదేళ్లుగా ఉద్యోగ అవకాశాలు లేక కొందరు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్తుంటే మరికొందరు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వం ఒక్క విశాఖ జిల్లాలో దాదాపు లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందన్నారు. విశాఖలో అన్ని రకాల పరిశ్రమలను వెళ్లగొట్టడంతో వ్యాపారాలు కూడా తగ్గిపోయాయన్నారు. దీంతో మాల్స్‌లో పనిచేసే వారు కూడా తక్కువ జీతాలకు పనిచేయాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. నగరంలో శాంతి భద్రతలు అధ్వానంగా ఉన్నాయని,చాలామంది డ్రగ్స్‌కు బానిస అవుతున్నారని తెలిపారు. కూటమి అధికారంలోకి వస్తే ఒక్క విశాఖలోనే లక్ష ఉద్యోగాలు కల్పించాలని తాను లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపారు. వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ విశాఖ ప్రశాంత వాతావరణం దెబ్బతినేలా వైసీపీ ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. దోపిడీలు, హత్యలు, రౌడీయిజం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ మాల్స్ అధినేత మావూరి వెంకటరమణ, పలువురు వ్యాపారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో బ్రాహ్మణులపై దాడులు

మధురవాడ : వైసీపీ ప్రభుత్వంలో బ్రాహ్మణులపై ఎన్నో దాడులు జరిగాయని శ్రీభరత్ అన్నారు. ఆయన మధురవాడలో బ్రాహ్మణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు బ్రాహ్మణ కార్పొరేషన్ వల్ల యువత లబ్ధి పొందారని గుర్తు చేశారు. మళ్లీ ఆ రోజులు రావాలంటే కూటమి అధికారంలోకి రావాలన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఆనంద సూర్య అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.


పార్టీలో చేరిన బొడ్డపాలెం గ్రామస్థులతో గంటా శ్రీనివాసరావు


నారీభేరి సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి శ్రీభరత్

పేదల అభ్యున్నతే లక్ష్యం

- కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శ్రీభరత్, గంటా శ్రీనివాసరావు
- పీఎంపాలెంలో నారీభేరి సమావేశం

కొమ్మాది, మే 9 : పేదల అభ్యున్నతే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఏర్పడిందని కూటమి విశాఖ ఎంపీ, భీమిలి అసెంబ్లీ అభ్యర్థులు శ్రీభరత్, గంటా శ్రీనివాసరావు అన్నారు. గురువారం వారు పీఎం పాలెం వి. కన్వెన్షన్ హాల్‌లో జరిగిన మహాశక్తి, మహిళా సాధికారత సమావేశంలో మాట్లాడారు. ముందుగా శ్రీభరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను మొదట ప్రారంభించింది టీడీపీ అన్నారు. ఎన్టీ రామారావు రెండు రూపాయలకు కిలో బియ్యం, పేదలకు జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు వంటివి అమలు చేయగా చంద్రబాబు అన్నా క్యాంటీన్, టిడ్కో గృహాలు, డ్వాక్రా సంఘాల ఏర్పాటు వంటి పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ టీడీపీ మొదటి నుంచీ మహిళా పక్షపాతి అని, నాటి ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, చట్టసభల్లో మహిళలకు ప్రాధాన్యత కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో గంటా సతీమణి శారద, విశాఖ పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమి లీలావతి, భీమిలి మండల మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, 7వ వార్డు కార్పొరేటర్ పిళ్లామంగమ్మ,జనసేన నాయకురాలు పోతిన అనురాధ, భువనేశ్వరి, బీజేపీ నాయకురాలు కుంటబుక్త సునీత, ఏలూరు దర్మావతి, భీమిలి టీడీపీ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు, జీవన్ పాల్గొన్నారు. కాగా గంటా రవితేజ 6వ వార్డులోని భగవాన్ దాస్ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గరె గురునాథ్, వార్డు జనసేన అధ్యక్షుడు సంతోష్‌నాయుడు ఆధ్వర్యంలో భగవాన్‌దాస్‌కాలనీ నుంచి కొమ్మాది జంక్షన్, రేవళ్లపాలెం ప్రాంతాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు.


కొమ్మాది : పార్టీలో చేరిన వారితో గంటా, శ్రీభరత్

టీడీపీలో పలువురి చేరిక

ఆనందపురం/కొమ్మాది : మండలంలోని వెల్లంకి పంచాయతీ బొడ్డపాలెం గ్రామానికి చెందిన పలువురు గురువారం టీడీపీలో చేరారు. వారికి ఎంవీపీ కాలనీలోని తన నివాసంలో గంటా శ్రీనివాసరావు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ కూటమికి పట్టం కట్టడానికి రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి రాజబాబు, వెల్లంకి నాయకులు కంచరాపు శ్రీనివాసరావు, పడాల అప్పలనాయుడు, మాజీ ఎంపీపీ చెన్నా నరసింగరావు, తది తరులు పాల్గొన్నారు. కాగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అనుచరుడు పోతిన శివ, పోతిన వెంకట్రావు టీడీపీలో చేరారు. పీఎం పాలెంలో జరిగిన కార్యక్రమంలో వారికి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, ఎమ్మెల్యే అభ్యర్థి గంటా కండువాలు వేశారు.

భీమిలిలో 771 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

భీమునిపట్నం, మే 9 : పట్టణంలోని డైట్ కళాశాలలో మూడు రోజులుగా జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో మొత్తం 1174 మంది ఓటర్లకు గాను 771 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని ఆర్‌ఓ ఎస్.భాస్కర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కూడా పోలింగ్ కేంద్రం ఉంటుందని, ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అలాగే హోమ్ ఓటింగ్‌కు సంబంధించి నియోజకవర్గంలో మొత్తం 509 మంది ఓటింగ్ చేయవలసి వుండగా ఇప్పటివరకూ 494 మంది వినియోగించుకున్నారన్నారు.

చందనంలో సుగంధ ద్రవ్యాల మేళవింపు

సింహాచలం, మే 9 : వరాహలక్ష్మీనృసింహస్వామికి శుక్రవారం రాత్రి శ్రీవైష్ణవ స్వాముల సహస్ర ఘటాభిషేకం అనంతరం సమర్పించనున్న చందనపు ముద్దను దేవాలయ వైదికులు సుగంధ ద్రవాలను మేళవించి సిద్ధం చేశారు. ఆలయ స్థానాచార్యులు రాజగోపాల్ పర్యవేక్షణలో గురువారం కుంకుమ పువ్వు, బావంచాలు, కస్తూరి, కస్తూరి పసుపు, తదితర 16 రకాల సుగంధాల చూర్ణాలను మిళితం చేశారు. చందనోత్తరణ తరువాత స్వామివారి హృదయంపై, శిరస్సుపై ఉంచేందుకు కావాల్సిన చందనపు ముద్దలను కూడా సిద్ధం చేశారు. అలాగే సహస్ర ఘటాభిషేకంలో పంచామృతాభిషేకానికి వినియోగించేందుకు కలశాలను సిద్ధం చేశారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : రామ్

భీమునిపట్నం : చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తెలుగుశక్తి అధ్యక్షుడు బీవీ రామ్ అన్నారు. గురువారం ఆయన భీమిలిలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు.

కూటమితోనే ప్రజల కష్టాలకు చెక్

మధురవాడ, మే 9 : రాష్ట్రంలో ఐదేళ్లుగా ప్రజలు పడుతున్న కష్టాలకు కూటమి ప్రభుత్వంతో చెక్ పడుతుందని జబర్దస్త్ నటుడు రామ్ ప్రసాద్ అన్నారు. వి. కన్వెన్షన్‌లో జరిగిన మహిళా సాధికారత సభలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు, పవన్, మోదీ పాలన రావాలంటే అందరూ కూటమి అభ్యర్థుల విజయానికి సహకరించాలని కోరారు.

సినిమా గైడ్

- **బాక్ :** జగదాంబ, శ్రీరామ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీ (గాజువాక)
- **ఆ ఒక్కటి అడక్కు :** మెలోడీ, సంగం, కిన్నెర, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), లిఖిత(శ్రీహరిపురం), శ్రీకన్య-2 (గాజువాక), శ్రీకన్య సినీపోలిస్ , దుర్గ, (మధురవాడ).
- **ప్రసన్నవదనం :** శరత్, వెంకటేశ్వర-1, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం),
- **శబరి :** వెంకటేశ్వర.
- **రత్నం :** అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** రమాదేవి, మౌర్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్ :** శారద, మోహిని (గాజువాక),
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 25, టమాటా 22, వంకాయలు (తెలుపు) 20, వంకాయలు (నలుపు) 20, బెండకాయలు 30, పచ్చిమిర్చి 42, కాకరకాయలు 34, బీరకాయలు 40, ఆనపకాయలు 12, కాలీఫ్లవర్ 34, క్యాబేజ్ 20, క్యారెట్ 36, దొండకాయలు 27, బంగాళా దుంపలు 26, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 28, అల్లం (పాతది) 150, బరబటి 44, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 105, గోరుచిక్కుడు 32, దోస కాయలు 18, వెల్లుల్లి (పెద్దవి) 185, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 80, పొటల్స్ 40, కీరదోస 28, కాప్సికమ్ 48, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 44, చిలగడదుంపలు 38, కంద 60, దేముడు చిక్కుడు 52, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	500
విజయనగరం	504
శ్రీకాకుళం	504

చికెన్ ధరలు

బ్రాయిలర్

రైతు ధర	-- 133
ఫారం ధర	-- 153
విత్ స్కిన్	-- 276
స్కిన్‌లెస్	-- 286

మరికొన్ని సిటీ వార్తలు పేజీ 10 లో..

భీమిలి అభివృద్ధికి మరిన్ని ప్రణాళికలు

వైసీపీ అభ్యర్థి ముత్తంశెట్టి

భీమునిపట్నం, మే 9 : వైసీపీ ఐదేళ్ల పాలనలో భీమిలి నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశామని, మరోసారి అధికారంలోకి వచ్చాక మరిన్ని పనులు చేపడతామని ఆ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. గురువారం సాయంత్రం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో భీమిలి మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తగరపువలసలో ఆర్టీసీ కాంప్లెక్స్, భీమిలిలో ఫిషింగ్ జెట్టీ నిర్మాణం చేపడతామన్నారు. అన్నవరం గ్రామాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని, పాండ్రంగి వంతెన నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించడంతో పాటు భీమిలి ప్రభుత్వ మహిళా కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. చిట్టివలస పెద్ద చెరువు ఆధు నీకరణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. తగరపువలసలో ఇండోర్ స్టేడియం నిర్మించి క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. పాతమూలకుద్దు, గుడివాడ గోస్తనీ నదీ ప్రవాహం వద్ద పూనుగట్టు నిర్మిస్తామన్నారు. ఆనందపురం మండలం కణమాంలో ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ నిర్మించి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. భీమిలి ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా, మధురవాడ పీహెచ్‌సీని 30 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేస్తామన్నారు.భీమిలి ప్రాంతాన్ని క్రీడా హబ్‌గా తీర్చిదిద్ది జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువస్తామన్నారు.నియోజకవర్గంలో సాంకేతిక విద్య పూర్తి చేసిన విద్యార్థులకు ఐటీ కంపెనీల్లో ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. ఆనందపురం పూల మార్కెట్‌ను విస్తరించి మినీ కోల్డ్ స్టోరేజి నిర్మిస్తామని తెలిపారు.


క్యాంపు కార్యాలయంలో మేనిఫెస్టోను విడుదల చేస్తున్న ముత్తంశెట్టి

టీడీపీ లోకల్ మేనిఫెస్టో నమ్మేలా లేదు

కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదని ముత్తంశెట్టి విమర్శించారు. అసలు ఆయనకు నియోజకవర్గం అభివృద్ధిపై కనీసం అవగాహన లేదన్నారు. పంచ గ్రామాల సమస్యను ఎంతవరకు తాము పరిష్కరించామో, హైకోర్టులో ఏ పరిస్థితిలో కేసు వుందో తెలుసుకోవాలన్నారు. చిట్టివలస జ్యూట్ మిల్లు కార్మికుల సమస్యను చాలావరకూ పరిష్కరించామని తెలిపారు. తాము చేస్తున్న అభివృద్ధిని వారు చేస్తామని చెప్పుకోవడం విడ్డూరంగా వుందన్నారు. 2014-19లో ఆయన వేసిన శంకుస్థాపన శిలాఫలకాలు ఇప్పటికీ వెక్కిరిస్తున్నాయని విమర్శించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దాట్ల ప్రసాదరాజు, పద్మనాభం ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జడ్పీ వైస్ చైర్మన్ సుంకరి గిరిబాబు, నాయకులు మైలపల్లి షణ్ముఖరావు, అల్లిపిల్లి నర్సింగరావు, గుండాసు మదునాయుడు, కరుణాకర్‌రెడ్డి, కదిరి ఎల్లాజి, జీరు వెంకటరెడ్డి, కోరాడ లక్ష్మణ, బంగార్రాజు, అముజూరి అప్పారావు పాల్గొన్నారు.


పీఎంపాలెంలో ప్రచారం చేస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు, బొత్స ఝాన్సీ

అర్హులందరికీ పథకాలు అందజేశాం

తగరపువలస : వైసీపీ ఐదేళ్ల పాలనలో కుల మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేశామని ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. గురువారం సాయంత్రం ఆయన చిట్టివలస నటరాజ ఫంక్షన్ హాలులో శిష్టకరణ సంఘాల ప్రతినిధులు, క్రైస్తవ మత పెద్దలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ ఏర్పాటు చేసి కొద్దిమందికి మాత్రమే ప్రయోజనం కల్పించగా వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి న్యాయం చేసిందని ఆయన చెప్పారు.

కొమ్మాది : వైసీపీ పాలనలో మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామని ముత్తంశెట్టి అన్నారు. ఆయన ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీతో కలిసి పీఎం పాలెం పరిసర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ సంక్షేమం దిశగా అడుగు వేశారని, గత పాలకులు మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు కార్పొరేటర్ లక్ష్మీప్రియాంక, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, పోతిన ప్రసాదు, పోతిన ఎల్లాజీ, గాదె రోసిరెడ్డి, సియాద్రి కనకరాజు, పిళ్లా రమణ, పోతిన మూర్తిబాబు తదితరులు పాల్గొన్నారు.


పదో వార్డులో వెలగపూడికి హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళ


పోలమాంబ ఆలయంలో పూజలు చేస్తున్న వెలగపూడి సుజన, తదితరులు

నాలుగోసారి గెలుపు ఖాయం : వెలగపూడి

ఆరిలోవ, మే 9 : జీవీఎంసీ పదో వార్డులో కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి ఆధ్వర్యంలో తూర్పు కూటమి అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే నాలుగోసారి కూడా తానే ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని చెప్పారు. 13న జరిగే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా, శ్రీభరత్‌ను ఎంపీగా సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు, రాజేష్, పాల్గొన్నారు. అలాగే ఆరిలోవలో ఉపకార ఛారిటబుల్ ట్రస్టు అధినేత కంచెర్ల అచ్యుతరావు.ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యంలోనూ వెలగపూడి సుందరయ్య నగర్, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ. ఎస్‌కెఎల్ఎం నగర్ ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంద ధర్మారావు, ఎల్లమల్లి సురేష్, మజ్జి రమణి, ఒమ్మి అప్పలరాజు. దాడి సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెదవాల్తేరు : నియోజకవర్గంలో కూటమి అభ్యర్థులకు మహిళలు బ్రహ్మరథం పడుతున్నారని వెలగపూడి రామకృష్ణబాబు సతీమణి సుజన అన్నారు. గురువారం ఆమె కుటుంబ సభ్యులతో కలిసి పెదవాల్తేరులో కరకచెట్టు పోలమాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబునాయుడు పాలనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు వెలగపూడి అని చెప్పారు. ఆయన్ను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలగపూడి కుటుంబ సభ్యులు పద్మజ, సీత, మాధురి,శ్రీలక్ష్మి, సబిత, సరోజ, రాధిక సుమా, పీతల అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మరోసారి ఆశీర్వదించండి : ఎంవీవీ


ఎంవీవీ సత్యనారాయణకు దిష్టి తీస్తున్న మహిళ


9వ వార్డులో ప్రచారానికి వచ్చిన నాగజ్యోతి, శరత్

ఎంవీపీ కాలనీ, మే 9 : ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మీ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచన చేయడం లేదని తూర్పు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ ఆరోపించారు. గురువారం రాత్రి ఎంవీపీ కాలనీలోని అప్పుఘర్ వద్ద నిర్వహించిన సిద్ధం సభలో ఆయన మాట్లాడారు. భుజాలపై చెయ్యి వేసేవారిని కాకుండా, ఆకలి తీర్చేవారిని ఆశీర్వదించాలని కోరారు. మత్స్యకారులకు అండగా వైసీపీ ప్రభుత్వం ఉందని, అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే పక్కా గృహాలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మళ్లీ వైసీపీ వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయచందర్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీవీ నారాయణ, ఎస్సీ జోనల్ ఇన్‌చార్జి అల్లంపల్లి రాజబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోని శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విశాలాక్షినగర్ : అర్హులకు సంక్షేమ పథకాలు అందాలన్నా, విశాఖ పరిపాలన రాజధానిగా కావాలన్నా మళ్లీ జగన్‌ను గెలిపించాలని తూర్పు వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ సతీమణి నాగజ్యోతి, తనయుడు శరత్ అన్నారు. గురువా రం వారు 9వ వార్డులోని విశాలాక్షినగర్, కైలాసగిరి కూడలి, జోడుగుళ్లపాలెం ప్రాంతాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎం. జ్ఞానిత, గన్నమనేని పద్మ, మందాడి రాధిక, సీతామహాలక్ష్మి, భాషా తదితరులు పాల్గొన్నారు.

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

రానున్న సార్వత్రిక ఎన్నికలను రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. విజయమే లక్ష్యంగా వ్యూహ, ప్రతివ్యూహాలను రచిస్తున్నాయి. అధికారంలోకి రావడానికి సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. ఇటు కూటమి, అటు అధికార వైసీపీ...మేనిఫెస్టోలను విడుదల చేశాయి. ఆయా పార్టీలకు చెందిన శ్రేణులు మేనిఫెస్టోలను ప్రజల్లోకి తీసుకువెళుతున్నాయి. ఈ రెండు మేనిఫెస్టోలపైనా పెద్దఎత్తున ప్రజల్లో చర్చ జరుగుతోంది. రెండు మేనిఫెస్టోలను పోల్చి చూస్తున్న ప్రజలు టీడీపీ, జనసేన, బీజేపీ విడుదల చేసిన మేనిఫెస్టో పట్ల ఆకర్షితులవుతున్నారు. అన్ని వర్గాలకు మేలు చేకూర్చేదిగా కూటమి మేనిఫెస్టో ఉందన్న భావనను అధికశాతం మంది వ్యక్తపరుస్తున్నారు. ప్రస్తుతం వైసీపీ అమలు చేస్తున్న పథకాలకు మించి లబ్ధి చేకూర్చేలా ఉండడంతో ప్రజలు తెలుగుదేశం, జనసేన మేనిఫెస్టో వైపు ఆకర్షితులవుతున్నారు. అన్ని వర్గాలకు మేలు చేకూర్చేలా మేనిఫెస్టో ఉండడం కూడా కూటమి పార్టీలకు చెందిన అభ్యర్థులకు కలిసి వస్తోంది. మేనిఫెస్టోకు ప్రజల నుంచి ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన వస్తుండడంతో అభ్యర్థులతోపాటు నాయకులు కూడా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

మహిళల్లో సానుకూలత..



కూటమి మేనిఫెస్టోలో పలు అంశాలు మహిళలకు భారీగా లబ్ధిని చేకూర్చేలా ఉన్నాయి. దీంతో మహిళలంతా కూటమి వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున ఇస్తామన్న హామీ కీలకంగా మారింది. పెరిగిన నిత్యావసర సరకుల ధరలు, ఇతర ఖర్చులతో ఇల్లు గడవడం కూడా కష్టంగా మారుతోందని, ఈ తరుణంలో నెలకు రూ.1500 ఆర్థిక సాయాన్ని చెల్లించడం ఆర్థిక భరోసాను కల్పించినట్టు అవుతుందన్న రామ్‌నగర్‌కు చెందిన శ్రీలక్ష్మి పేర్కొన్నారు. ఇంటింటికీ ప్రచారానికి వెళ్లినప్పుడు మహిళలంతా ఈ స్కీమ్ గురించే చెబుతున్నారని కూటమికి చెందిన ముఖ్య నేత ఒకరు చెప్పారు. అదేవిధంగా ఉచిత బస్సు ప్రయాణం పట్ల మహిళల్లో హర్షం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా కాలేజీలకు, ఉద్యోగాలకు వెళ్లేవారు ఈ పథకం పట్ల సానుకూలతను వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం వల్ల ప్రతినెలా కనీసం వేయి నుంచి రెండు వేల రూపాయల వరకు ఆదా అవుతాయని, ఇది ఆర్థికంగా తమకు లబ్ధిని చేకూరుస్తుందని మహిళలు చెబుతున్నారు. అదేవిధంగా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకంతో కనీసం నాలుగు వేల రూపాయల అదనపు భారం తగ్గుతుందన్న భావనను వ్యక్తం చేస్తున్నారు.

పెన్షనర్స్‌లో ఆనందం..



కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్‌ను నాలుగు వేల రూపాయలకు పెంచుతామని, అది కూడా ఏప్రిల్ నెల నుంచే చెల్లిస్తామని ఇచ్చిన హామీపై పెన్షనర్స్‌లో ఆనందం వ్యక్తంఅవుతోంది. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం రూ.3 వేలు పెన్షన్ ఇస్తోంది. టీడీపీ హయాంలో రెండు వేల రూపాయలు ఇవ్వగా దానిని మూడు వేలు చేయడానికి అధికార పార్టీకి ఐదేళ్లు పట్టింది. కానీ, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు వేల రూపాయలు ఇస్తామని చెప్పడం పట్ల పెన్షనర్స్‌లో ఆనందం వ్యక్తమవుతోంది. అలాగే దివ్యాంగులకు రూ.ఆరు వేలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి రూ.పది వేలు చొప్పున పెన్షన్ అందించాలన్న నిర్ణయం పట్ల సానుకూలత వ్యక్తమవుతోంది.

నెలకు ఒక్కో మహిళకు రూ.4 వేలు లబ్ధి



టీడీపీ, బీజేపీ, జనసేన ప్రకటించిన మేనిఫెస్టో అన్ని వర్గాలకు అండగా ఉండేలా ఉంది. ముఖ్యంగా మహిళలకు ఆర్థిక భరోసాను కల్పించే పథకాలు ఎన్నో ఉన్నాయి. ప్రతినెలా రూ.1500 ఆర్థిక సాయం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా నెలకు కనీసం ఒక్కో మహిళకు రూ.4 వేల వరకు ఆర్థిక ప్రయోజనం దక్కేలా ఈ పథకాలు ఉన్నాయి. చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్న ఎన్నో కుటుంబాల్లో కూటమి మేనిఫెస్టో ఆశలను చిగురింపజేస్తోంది. ఆర్థిక ఇబ్బందులకు ఈ పథకాలతో చెక్ పడుతుంది. అన్ని వర్గాల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని కూటమి ఈ మేనిఫెస్టో రూపొందించినట్టు ఉంది.

- బి.వేలంగణి, గృహిణి, ఐటీఐ జంక్షన్

మహిళలకు సాంత్వన



పెరిగిన నిత్యావసర సరకుల ధరలు, విద్యుత్/ఆర్టీసీ చార్జీల పెంపుతో ఆర్థికంగా కుటుంబాలు అల్లకల్లోలం అవుతున్నాయి. ప్రతి కుటుంబంపై గడిచిన కొన్నాళ్లుగా భారం పెరిగింది. ఇదంతా మహిళలను తీవ్రమైన ఒత్తిడికి గురిచేస్తోంది. కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతో మహిళలకు సాంత్వన లభించనుంది. మహిళలకు నెలకు రూ.1500 సాయం వారి నెలవారీ ఖర్చులకు ఉపయోగపడుతుంది.

- ఎస్.మంగ, గృహిణి, మురళీనగర్, విశాఖపట్నం

కూటమికి కలిసొస్తున్న మేనిఫెస్టో



సూపర్ సిక్స్, ఇతర పథకాలపై ఓటర్లలో సానుకూల స్పందన

డీఎస్సీపై తొలి సంతకం చేస్తామనడం సంతోషం



అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీపై సంతకం చేస్తామని చెప్పడం ఆనందంగా ఉంది. వేలాది మంది నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారు. ప్రైవేటు రంగంలో కూడా 20 లక్షల ఉద్యోగాలను కల్పించడం ద్వారా నిరుద్యోగాన్ని పూర్తిగా తగ్గించేందుకు అవకాశం ఉంది. ఉద్యోగాల కోసం ప్రిపరేషన్‌లో ఉండే నిరుద్యోగులకు ప్రతినెలా కనీసం రూ.5 వేలు వరకు ఖర్చు అవుతోంది. చదువుతున్నామన్న ఉద్దేశంతో ఇంట్లో వాళ్లు అప్పులు చేసి మరీ ఇస్తున్నారు. ఇప్పుడు నిరుద్యోగ భృతిని ప్రభుత్వం ఇవ్వడం వల్ల ఆర్థికంగా కుటుంబంపై ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఒకరకంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు సానుకూల వాతావరణంలో చదువుకునేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది.

- ఎం.సాయికుమార్, నిరుద్యోగి, విశాఖపట్నం

నిరుద్యోగుల్లో హర్షం



అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేస్తామని చంద్రబాబునాయుడు చెప్పడంపై నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాలు సాధించేంత వరకు నిరుద్యోగులకు రూ.3 వేలు చొప్పున భృతి చెల్లిస్తామన్న హామీ కూడా యువతను ఆకట్టుకుంటోంది. ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన నైపుణ్యాలు సాధించేలా చేయడంతోపాటు ఏడాదికి నాలుగు లక్షల చొప్పున మొత్తం 20 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించడంపై నిరుద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ హామీలతో దాదాపు 80 శాతం మంది యువత కూటమి వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రచారానికి వెళ్లిన సమయంలో యువత నుంచి సానుకూల లభించడం కనిపిస్తోందని కూటమి నేతలు చెబుతున్నారు.

అభివృద్ధి.. సంక్షేమం

చంద్రబాబునాయుడు ఒక్క సంక్షేమానికే కాకుండా...రాష్ట్ర అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇస్తారన్న నమ్మకం సర్వత్రా వ్యక్తమవుతోంది. గడిచిన ఐదేళ్లలో పెద్దగా పరిశ్రమలు రాలేదని, చంద్రబాబునాయుడు తనకున్న అనుభవాన్ని ఉపయోగించి పరిశ్రమలు ఏర్పాటు చేయించగలిగితే... పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్న భావన యువతలో వ్యక్తమవుతోంది. ఇది కూడా కూటమికి సానుకూలంగా కనిపిస్తోంది. ఏదిఏమైనా కూటమి మేనిఫెస్టో అభ్యర్థులకు బలంగా మారింది.

కూటమి మేనిఫెస్టోతో పేద వర్గాలకు మేలు



కూటమి పార్టీలు ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టో బాగుంది. కచ్చితంగా అమలు చేసినట్టయితే పేద వర్గాలకు మేలు జరుగుతుంది. పింఛన్ నెలకు రూ.నాలుగు వేలకు పెంచడం, ఇంట్లో ఉండే ఆడబిడ్డకు నెలకు రూ.1500 ప్రకటించడం, ముఖ్యంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామనడం వల్ల పేద వర్గాలకు ఆర్థిక భారం తగ్గుతుంది. అలాగే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం మంచి నిర్ణయం.

- మావూరి రవికుమార్, వెల్డర్, అనకాపల్లి

సకల జనులకు మేలు



కూటమి మేనిఫెస్టో సకల జనులకు మేలు చేస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాలను అక్కున చేర్చుకునేలా ఉంది. పెంఛన్ పెంపు లక్షలాది మందికి భరోసా కల్పిస్తుంది. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారు. రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రకటించారు. మేనిఫెస్టో అమలుతో ఆదాయ వనరులు పెరగడం ద్వారా సుస్థిరమైన అభివృద్ధి సాధ్యపడుతుంది.

- తుమ్మూరి సుబ్రమణ్యం, వడ్డాది, బుచ్చెయ్యపేట మండలం

పేద, మధ్య తరగతికి లబ్ధి



తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి రూ.15 వేలు ఇస్తామని ప్రకటించడం సంతోషించదగ్గ విషయం. అలాగే ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500, అన్నదాత పథకంలో రైతులకు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సాయం వంటి పథకాలు ఎంతో ఉపయోగపడతాయి. సూపర్ సిక్స్ పథకాల ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు జరుగుతుంది.

- పోలుపర్తి పెద్దబాబు, బలిఘట్టం

- కూటమి, వైసీపీ మేనిఫెస్టోలను పోల్చి చూసుకుంటున్న జనం
- అధికార పార్టీ మేనిఫెస్టో కంటే కూటమి మేనిఫెస్టో బాగుందనే అభిప్రాయం
- మహిళలను ఆకర్షిస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, ప్రతినెలా రూ.1500 ఆర్థిక సాయం, మూడు ఉచిత సిలిండర్లు హామీలు
- డీఎస్సీ, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి హామీలపై నిరుద్యోగుల్లో హర్షం
- ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళుతున్న మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు
- ప్రతి ఇంటికీ సంక్షేమం, అంతకు మించిన అభివృద్ధి నినాదంతో ప్రజల్లోకి అభ్యర్థులు



ఉద్యోగ అవకాశాలు కల్పనకు పెద్దపీట



నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కూటమి మేనిఫెస్టోల్లో పేర్కొన్న అంశాలు బాగున్నాయి. పోటీ పరీక్షల్లో ఉన్న యువతకు నిరుద్యోగ భృతితో వారికి లభిస్తుంది. ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు చేయాలనుకునే వారికి కూడా పెద్ద పీట వేసినట్టు కనిపిస్తోంది. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేలా ప్రణాళికలు వేయడం హర్షణీయం. ఇది ఎంతో మంది నిరుద్యోగులకు మేలు చేకూరుస్తుంది. ముఖ్యంగా కుటుంబ పరిస్థితులు వల్ల ఉన్నత చదువులు చదవలేక ప్రైవేటు రంగాల్లో, పరిశ్రమల్లో చేరానుకునే యువతకు ఇది హామీ మేలు చేకూరుస్తుంది. అన్ని వర్గాలకు అండగా ఉండేలా మేనిఫెస్టోను రూపొందించారు.

- ఆర్.నాగరాజు, నిరుద్యోగి, విశాఖపట్నం

సూపర్ సిక్స్ పథకాలు అద్భుతం



కూటమి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటున్నది. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాలు హైలెట్‌గా చెప్పవచ్చు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు నెలకు రూ.1500, రైతులకు ఏడాదికి రూ.20 వేలు, పాఠశాలకు వెళ్లే ప్రతి పిల్లవాడికి ఏడాదికి రూ.15 వేలు ఇవ్వడం చాలా గొప్ప విషయం. డీఎస్సీపై తొలిసంతకం, నిరుద్యోగ భృతి హామీలు యువతను ఆకర్షిస్తున్నాయి. కూటమి విజయానికి మేనిఫెస్టో ప్రధాన భూమిక పోషిస్తుందని చెప్పడంలో సందేహంలేదు.

- పలాసి రామారావు, తాజంగి, చింతపల్లి మండలం

విశాఖ జిల్లాలో 8 వేల మంది అంధ ఓటర్లు

- బ్రెయిలీ లిపిలో బ్యాలెట్ పత్రాలు

విశాఖపట్నం, మే 9 (ఆంధ్రజ్యోతి): ఈనెల 13న జరగనున్న ఎన్నికల పోలింగ్‌లో దివ్యాంగులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. విశాఖ జిల్లాలో ఈ కేటగిరీలో సుమారు ఎనిమిదివేల మంది అంధ ఓటర్లు ఉన్నట్టు గుర్తించారు. వీరిలో కొద్దిమంది మాత్రమే ఇంటి దగ్గర ఓటు వేశారు. మిగిలిన వారంతా తమ పరిధిలోని పోలింగ్ కేంద్రంలో ఈనెల 13న ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. అంధులు ఓటువేయడానికి వీలుగా ప్రతి పోలింగ్ కేంద్రంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీచేస్తున్న అభ్యర్థులతో కూడిన బ్యాలెట్ పేపరు బ్రెయిలీ లిపిలో అందుబాటులో ఉంచుతారు. పోలింగ్ అధికారి వద్ద ఈ బ్యాలెట్ తీసుకుని, అందులో వరుస సంఖ్యలో అభ్యర్థుల పేర్లను తెలుసుకుంటారు. తరువాత ఓటు వేసేందుకు సహాయకుని సాయం తీసుకుంటారు. అంధ ఓటర్లు తమతో సహాయకుడ్ని తీసుకురావచ్చు లేదా పోలింగ్ కేంద్రంలో ఎవరి నుంచి అయినా సాయం కోరే వెసులుబాటు ఉంది. ఆ వ్యక్తి సాయంతో ఈవీఎం ఉండే చోటకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకుంటారు. దీనికి సంబంధించి దివ్యాంగుల శాఖ ఇప్పటికే అంధులకు సమాచారం అందించింది.

భీమిలిలో పాగా వేద్దాం!



వి కన్వెన్షన్‌లో జరిగిన మహిళా సాధికార సమావేశంలో తన మనవళ్లకు తలపాగా చుడుతున్న గంటా

అరకులోయలో హోరాహోరీ

మొత్తం ఓటర్లు	15,54,633
పురుషులు	7,53,709 మంది
మహిళలు	8,00,813 మంది
ఇతరులు	111 మంది



వైరిచర్ల కిశోర్‌చంద్రదేవ్



కొత్తపల్లి గీత(బీజేపీ)



తనుజారాణి (వైసీపీ)



గొడ్డేటి మాధవి

- 2009లో పార్లమెంటు నియోజకవర్గం ఏర్పాటు
- ఇప్పటికి మూడుసార్లు ఎన్నికలు
- వైసీపీ రెండుసార్లు, కాంగ్రెస్ ఒకసారి గెలుపు
- ఈసారి కూటమి అభ్యర్థినిగా కొత్తపల్లి గీత, వైసీపీ తరపున తనూజరాణి, సీపీఎం అభ్యర్థిగా అప్పలనర్స

(పాడేరు-ఆంధ్రజ్యోతి)

నియోజకవర్గాల పునర్విభజనతో 2009లో కొత్తగా అరకులోయ కేంద్రంగా లోక్‌సభ స్థానం ఏర్పాటైంది. అప్పటివరకు అరకులోయ, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఖమ్మం జిల్లా భద్రాచలం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉండేవి. 2009లో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని పాడేరు, అరకులోయ అసెంబ్లీ స్థానాలు, తూర్పుగోదావరి జిల్లాలోని రంపచోడవరం, విజయనగరం జిల్లాలోని సాలూరు, కురుపాం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాలోని పాలకొండ అసెంబ్లీ స్థానాలతో అరకులోయ పార్లమెంటు నియోజకవర్గాన్ని ఏర్పాటుచేశారు. 2022లో కొత్త జిల్లాల ఏర్పాటుతో పాడేరు, అరకులోయ, రంపచోడవరం అల్లూరి సీతారామరాజు జిల్లాలోకి రాగా, సాలూరు, కురుపాం, పార్వతీపురం, పాలకొండ అసెంబ్లీ స్థానాలు పార్వతీపురం మన్యం జిల్లాలోకి వచ్చాయి.

అరకులోయ తొలి ఎంపీ కిశోర్‌చంద్రదేవ్

అరకులోయ నియోజకవర్గానికి తొలిసారి 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వైరిచర్ల కిశోర్‌చంద్రదేవ్ తన సమీప ప్రత్యర్థి సీపీఎం అభ్యర్థి మిడియం బాబూరావుపై 1,92,444 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కిశోర్‌చంద్రదేవ్‌కు 3,60,448 ఓట్లు రాగా బాబూరావుకు 1,68,014 ఓట్లు వచ్చాయి. దీంతో అరకులోయ పారమెంట్ స్థానానికి తొలి ఎంపీగా కిశోర్‌చంద్రదేవ్ చరిత్రలో నిలిచిపోయారు. అలాగే కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ఆయన కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖా మంత్రిగా పదవి పొందారు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కొత్తపల్లి గీత ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణిపై 91,398 ఓట్ల మెజారిటీ విజయం సాధించారు. కొత్తపల్లి గీతకు 4,13,191 ఓట్లు రాగా గుమ్మడి సంధ్యారాణికి 3,21,793 ఓట్లు వచ్చాయి. 2019 ఎన్నికల్లో టీడీపీ ఎంపీ అభ్యర్థిగా వైరిచర్ల కిశోర్‌చంద్రదేవ్ పోటీ చేయగా, వైసీపీ అభ్యర్థిగా గొడ్డేటి మాధవి బరిలోకి దిగారు. ఈ ఎన్నికల్లో కిశోర్‌చంద్రదేవ్‌పై మాధవి 2,21,398 ఓట్ల మెజారిటీతో విజయంసాధించారు. మాధవికి 5,57,561 ఓట్లు రాగా, కిశోర్‌చంద్రదేవ్‌కు 3,36,163 ఓట్లు వచ్చాయి. ఈసారి కూటమి (తెలుగుదేశం, జనసేన, బీజేపీ) అభ్యర్థిగా కొత్తపల్లి గీత పోటీ చేస్తుండగా వైసీపీ అభ్యర్థినిగా తనూజరాణి, సీపీఎం తరపున అప్పలనర్స పోటీ చేస్తున్నారు.

ఓటర్లు

అరకులోయ పార్లమెంట్ స్థానం పరిధిలో మొత్తం 15,54,633 మంది ఓటర్లున్నారు. వారిలో పురుషులు 7,53,709 మంది, మహిళలు 8,00,813 మంది, ఇతరులు 111 మంది ఉన్నారు. అలాగే ఈ పార్లమెంటు స్థానం అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. అవి రంపచోడవరం (ఎస్టీ), పాడేరు (ఎస్టీ), అరకులోయ (ఎస్టీ), పార్వతీపురం (ఎస్సీ), కురుపాం(ఎస్టీ), పాలకొండ (ఎస్టీ), సాలూరు (ఎస్టీ). ఎంపీతో పాటు ఆరు అసెంబ్లీ స్థానాలు ఎస్టీ రిజర్వుడు కాగా పార్వతీపురం ఒక్కటే ఎస్సీ రిజర్వుడు. దీంతో అరకులోయ పార్లమెంట్ స్థానానికి ఒక ప్రత్యేకత ఉంది.

ఎంపీ స్థానానికి 13 మంది అభ్యర్థులు పోటీ....

అరకులోయ పార్లమెంటు స్థానానికి 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కాని ప్రధాన పార్టీల అభ్యర్థులైన కొత్తపల్లి గీత (బీజేపీ), గుమ్మా తనుజారాణి (వైసీపీ), పి.అప్పలనర్స (సీపీఎం) మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. అలాగే వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకత కూటమి అభ్యర్థికి అనుకూలంగా ఉంటుందని బీజేపీ, టీడీపీ, జనసేన శ్రేణులు భావిస్తుండగా, తామే మళ్లీ ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకుంటామని వైసీపీ ధీమాతో ఉంది. అధికార, విపక్షాలను ప్రజలు విశ్వసించరని తమకే పట్టం కడతారని సీపీఎం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నేతలు అంటున్నారు.

అరకులోయ ఎంపీ స్థానం పరిధిలో ఓటర్ల వివరాలు....

అసెంబ్లీ స్థానం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
పాలకొండ	94,969	1,00,036	15	1,95,020
కురుపాం	94,336	99,736	42	1,94,114
పార్వతీపురం	93,514	96,292	11	1,89,817
సాలూరు	99,770	1,04715	4	2,044,89
అరకులోయ	1,19,429	1,26,053	7	2,45,489
పాడేరు	1,19,790	1,28,581	16	2,28,387
రంపచోడవరం	1,31,901	1,45,400	16	2,77,317
మొత్తం	7,53,709	8,00,813	111	15,54,633



నిస్వార్థంగా ఓటు వేయాలి



ఓటరు నిజాయితీగా ఉండాలి. తాయిలాలకు, ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంలో ఓటు వేయాలి. ఇలాంటి ఆలోచనలు ఉండి ఓటు వేస్తే చట్టసభలకు మంచి వారు వెళ్తారు. వారి వల్ల సమాజానికి మేలు జరుగుతుంది. వక్రంగా ఆలోచించి, మంచి ప్రభుత్వం ఏర్పాటు కావాలనుకోవడం స్వార్థమే అవుతుంది. అభ్యర్థుల గుణగణాలు పరిశీలించి ఓటు వేయాలి, కుల, మత ప్రలోభాలకు లోనుకాకూడదు.

- టీవీ నాగేశ్వరరావు, విశాఖ

యువతకు ఉపాధి కల్పించాలి



నిస్వార్థ నేతలను ఎన్నుకోవాలి. దేశ సంపద పెంచే విధంగా ఆలోచించే నాయకుడు చట్టసభలకు వెళ్తే రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది. నిరుద్యోగ యువతకు పూర్తిస్థాయిలో ఉపాధి కల్పించాల్సి ఉంది. పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. విద్య వైద్యం ఉచితంగా అందించాలి. ఇలాంటి వాటికి ప్రాధాన్యత ఇచ్చే వారు ఏపార్టీ వారైనా గెలిపించాలి. ఓటు వేసే ముందు ఆలోచించాలి.

- నర్రా సీతామహాలక్ష్మి, ఎండాడ

మీరూ పంపించండి

ఎన్నికల వేడి మొదలయ్యింది. పార్టీలు, అభ్యర్థులు సమరాంగణానికి సిద్ధమవుతున్నారు. ఎటువంటి వారు అధికారంలోకి రావాలని మీరు కోరుకుంటున్నారు? పాలకులు ఎలా ఉండాలనుకుం టున్నారు?, ఏం చేయాలని కోరుకుంటున్నారు? ...అభిప్రాయం ఏదైనా మీ మనసులో మాట మాతో పంచుకోండి. దాన్ని 'ఆంధ్రజ్యోతి' పాఠకుల ముందుంచుతాం. ఇంకెందుకు ఆలస్యం మీ అభిప్రాయాన్ని, ఫోటోతో సహా ఈ నంబరుకు వాట్సాప్ చేయండి.

వాట్సాప్ నంబర్ ... 9848212243